TGTEL/25/A0827

# ప్రజా దివాన్

తెలుగు దినపత్రిక

prajadivvs57@gmail.com

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా...? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9000281049

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను...

సంపుటి : 3 సంచిక : 237 | గురువారం 20-08-2026 | ఎడిటర్: ఎస్ ఎన్ మౌనిక | పేజీలు : 8 వెల 3 /-



## అంతరిక్ష పరిశోధనల్లో చైనా మరో కీలక ముందడుగు

- 'జూక్-3' రాకెట్‌ను విజయవంతంగా నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టిన చైనా
- ప్రయోగం అనంతరం తొలి దశను భూఉపరితలంపై సురక్షితంగా ల్యాండ్ చేసింది
- దాదాపు 66.1 మీటర్ల పొడవు, 9 ఇంజిన్లతో రాకెట్
- గాన్సు ప్రావిన్స్‌లోని మిన్‌చిన్ కౌంటీలో తొలి దశ ల్యాండింగ్

2లో

## కుటుంబం గురించే ఎక్కువ చెప్పా కానీ..: ఆత్మకథపై సోనియా గాంధీ

- ఎ జర్నీ ఆఫ్ లవ్' పేరుతో సోనియా గాంధీ ఆత్మకథ
- నవంబర్ 10న పుస్తకం ప్రచురితం
- తొలిసారి తన వ్యక్తిగత జీవితంపై మనసు విప్పనున్న సోనియా
- రాజకీయాల్లోకి రావడానికి హృదయవిదారక ఘటనలు, నష్టాలే కారణం

2లో



# తెలంగాణ ఇంటర్ బోర్డు ఆఫీసులో విజిలెన్స్ అధికారుల సోదాలు

- నాంపల్లిలోని ఇంటర్ బోర్డు ఆఫీసులో విజిలెన్స్ సోదాలు
- 2019 ఇంటర్ ఫలితాల గందరగోళంపై విచారణ
- గ్లోబరీనా కంపెనీ టెండర్ ప్రక్రియపై అధికారులు ఆరా
- మాజీ ఇంటర్ సెక్రటరీ అశోక్ ను విచారించిన విజిలెన్స్
- గ్లోబరీనా సంస్థ ఆఫీసుల్లో కూడా తనిఖీలు
- నీట్ ఫలితాల వ్యవహారంలో గ్లోబరీనా పేరు తెరపైకి
- 2019 ఫలితాల డేటా ప్రాసెసింగ్, టెండర్లపై పరిశీలన
- అవకతవకల ఆరోపణల నేపథ్యంలో దర్యాప్తు ముమ్మరం




### సోదాల ముఖ్యాంశాలు

- 2019 ఇంటర్ ఫలితాల గందరగోళం
- గ్లోబరీనా కంపెనీ పాత్రపై విచారణ
- టెండర్ ప్రక్రియలో అవకతవకల అనుమానాలు
- కీలక పత్రాలు, డేటా స్వాధీనం చేసుకునే అవకాశం



### అధికారుల దృష్టి ఈ అంశాలపై

- గ్లోబరీనా సంస్థకు ఎలా టెండర్ ఇచ్చారు?
- డేటా ప్రాసెసింగ్‌లో ఎలాంటి లోపాలు జరిగాయి?
- అధికారులు, ప్రైవేట్ సంస్థల మధ్య సంబంధాలపై ఆరా
- విద్యార్థుల భవిష్యత్తుతో సంబంధం ఉన్న వ్యవహారం

ప్రజా ప్రయోజనాల కోసం పారదర్శక విచారణ -- బాధ్యులపై కఠిన చర్యలు తప్పవు



## మేయర్, మున్సిపల్ చైర్మన్‌లకు ప్రత్యక్ష ఎన్నికలు

- పురపాలక శాసనముల సవరణ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం
- శాసనసభలో బిల్లును ప్రవేశపెట్టిన మంత్రి పొంగూరు నారాయణ
- ప్రత్యక్ష విధానంతో వేగవంతమైన నిర్ణయాలకు అవకాశం
- పట్టణాభివృద్ధి, పెట్టుబడుల ప్రోత్సాహానికి దోహదం

2లో



## గచ్చిబౌలి పీఎస్ పరిధిలో డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టు

హైదరాబాద్: నగరంలోని గచ్చిబౌలి పీఎస్ పరిధిలో ఎస్‌వోటీ, స్థానిక పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ చేపట్టి డ్రగ్స్ రాకెట్‌ను గుట్టురట్టు చేసినట్లు శేరిలింగంపల్లి డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. ముగ్గురు ప్రధాన డ్రగ్స్ సరఫరాదారులను అరెస్టు చేసి వారి వద్ద కొనుగోలు చేస్తున్న 16 మందిని అదుపులోకి తీసుకున్నామని చెప్పారు.

2లో

## త్యాగం మీది... అండ మాది

- వెలిగొండ నిర్వాసితులకు మరో రూ.200 కోట్ల పరిహారం
- నిర్వాసిత కుటుంబాలకు చెక్కు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఇప్పటి వరకూ రూ.518 కోట్లు పరిహారం చెల్లింపు

**అమరావతి, ఆగస్ట్ 19 :** వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశ ప్రారంభోత్సవానికి గడువు దగ్గర పడుతున్న వేళ... నిర్వాసిత గ్రామాల ప్రజలకు పరిహారం అందిస్తూ ప్రభుత్వం భరోసా కల్పిస్తోంది. వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం కోసం భూములు, ఇళ్లు కోల్పోయి త్యాగాలు చేసిన నిర్వాసిత కుటుంబాలకు అండగా నిలుస్తోంది. జూన్ 27న రూ.300కోట్లు అందించిన ప్రభుత్వం...బుధవారం ముంపు బాధితులకు మరో రూ.200 కోట్ల పరిహారాన్ని ప్రభుత్వం అందించింది.

2లో



## అవయవదాత కుటుంబాలకు రూ.లక్ష సాయం



2లో

- శాసనసభలో మానవ అవయవాల మార్పిడి సవరణ బిల్లు ఆమోదం
- బ్రెయిన్‌డెడ్ వ్యక్తుల కుటుంబాలకు ఆర్థిక సాయం పెంపు ప్రతిపాదన
- రాష్ట్రంలో 5,920 మంది అవయవాల కోసం నిరీక్షణ
- కొత్త నిబంధనలతో 'స్వాప్ దానం'కు చట్టబద్ధ అవకాశం

## రిజర్వేషన్లతో బీసీలకు న్యాయం



2లో

- స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లపై హర్షం
- తాడేపల్లిలో బీసీ నేతల ఆధ్వర్యంలో సంబరాలు
- చంద్రబాబు నిర్ణయం చారిత్రాత్మకమన్న మంత్రి సవిత

## రానున్న ఎన్నికల్లో పరకాల నుంచే పోటీ చేస్తా: కొండా సుస్మితా పటేల్

గీసుగొండ: రానున్న ఎన్నికల్లో పరకాల అసెంబ్లీ నియోజకవర్గం నుంచే పోటీ చేస్తానని మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్ స్పష్టం చేశారు. బుధవారం దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ జన్మదిన వేడుకలను గీసుకొండలో కొండా అభిమానులు ఘనంగా నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సుస్మితా పటేల్ మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధిష్ఠానం పార్టీ టికెట్ ఇవ్వకుంటే ఇండిపెండెంట్‌గా పరకాల నుంచే బరిలో దిగుతానని అన్నారు.

## రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు.. కొండా సురేఖ కుమార్తెకు కాంగ్రెస్ నోటీసులు



2లో

## 22ఏ భూముల అంశం.. పొంగులేటిని బర్తరఫ్ చేయాలి: హరీశ్‌రావు



- 22ఏ నిషేధిత భూముల జాబితాపై హరీశ్‌రావు తీవ్ర ఆరోపణలు
- 30, 40 ఏళ్లుగా లేని సమస్య ఇప్పుడే ఎందుకు వచ్చిందని ప్రశ్న
- 22ఏ జాబితా నుంచి తొలగించి రిజిస్ట్రేషన్లు చేసి.. మళ్లీ జాబితాలో పెట్టారన్న ఆరోపణ
- 10 రోజుల క్రితం ఒక్క ఎకరా కూడా 22ఏలో పెట్టలేదన్న పొంగులేటి
- ఇప్పుడు అధికారులు తప్పు చేశారంటున్నారని విమర్శ

2లో

## ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య.. 27 సార్లు పొడిచిన నిందితుడు:

నల్గొండ: సంచలనం సృష్టించిన నల్గొండ జిల్లా కొండమల్లేపల్లిలోని నాగార్జున స్కూల్ ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య కేసులో నల్గొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ కీలక విషయాలు వెల్లడించారు.



2లో

ప్రజా దివాస్ తెలుగు దినపత్రిక

20-08-2026

# సంపాదకీయం

## మార్పుల ముంగిట్లో బీజేపీ!

జూలైలో అపూర్వ ప్రకంపనలు సృష్టించిన విద్యార్థుల నిరసనలు, ఆ తర్వాత నినాదాల హోరులో కొట్టుకుపోయిన పార్లమెంటు వర్షాకాల సమావేశాలు, బంకీపూర్ సహా మూడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఉప ఎన్నిక ఫలితాల తీరుతెన్నుల తర్వాత భారతీయ జనతా పార్టీ, కేంద్ర ప్రభుత్వ వ్యవహార శైలిలో ఏమైనా మార్పు వచ్చిందా? ఇదే ఇప్పుడు దేశ రాజధానిలో ఒక ప్రధాన చర్చనీయాంశంగా ఉన్నది. ప్రస్తావిత పరిణామాల ప్రభావం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌లోనూ తీవ్ర స్థాయిలో ఉన్నదని చెప్పక తప్పదు. సమాజంలో వస్తున్న మార్పులపై ఉలిక్కిపడినట్లు కనపడిన ఆర్ఎస్ఎస్ ఉన్నట్లుండి దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున యువతను, విద్యార్థులను సమీకరించే కార్యక్రమంలో పడింది. సోమవారం నుంచి విశాఖపట్టణం పొలిమేరల్లోని గుడిలోవలో మూడు రోజుల పాటు జరిగే ఆర్ఎస్ఎస్ అఖిల భారత సమన్వయ బైఠక్ సమావేశంలో బీజేపీతో సహా ఆరెస్సెస్‌కు చెందిన 32 అనుబంధ సంఘాలు హాజరవుతున్నాయి. ఈ సమావేశాల్లో కూడా 'జన్ జడ్, యువతతో సంబంధాలను ఎలా మెరుగుపరుచుకోవాలి?' అన్నదే ప్రధాన అజెండా. 2027 మార్చి నాటికి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌లో భారీ అంతర్గత మార్పుల క్రమం పూర్తయి కొత్త నాయకత్వంతో ప్రజల ముందుకు సరికొత్తగా వచ్చే తరుణంలో గుడిలోవ సమావేశాలు జరుగుతున్నాయి. ఇవి 'సంఘ్' పరిణామ క్రమంలో కీలక భూమిక నిర్వహించనున్నాయి. 'సంఘ్'తో పాటు భారతీయ జనతా పార్టీలో పరివర్తనానికి కూడా ఈ సమావేశాలు దోహదం చేసే అవకాశాలు లేకపోలేదు.

పన్నెండేళ్ల క్రితం భారతీయ జనతా పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన అనంతరం చోటుచేసుకున్న పరిణామాల ప్రభావం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌పై కూడా ఉన్నదనడంలో సందేహం లేదు. 32 అనుబంధ సంఘాల్లో బీజేపీ ఒకటి అని 'సంఘ్'లో కొందరు భావించవచ్చు కాని ఈ పన్నెండేళ్ల కాలంలో కేంద్రంలో మోదీ నాయకత్వంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీయే 'సంఘ్' రూపురేఖలను మార్చిందని చెప్పడానికి ఆస్కారం లేకపోలేదు. కేంద్ర ప్రభుత్వంలోని సమస్త మంత్రిత్వ శాఖల్లోనూ 'సంఘ్' బాధ్యులు చేరడం ఒక ఎత్తు అయితే ప్రభుత్వం చేసే తప్పిదాలు, దుశ్చర్యల బాధ్యత కూడా 'సంఘ్' స్వీకరించాల్సి రావడం మరో ఎత్తు. పాకిస్థాన్ వెళ్లి మహమ్మదాలీ జిన్నాకు ఘనంగా నివాళు లర్పించినందుకు నాటి బీజేపీ అగ్రనేత లాల్‌కృష్ణ ఆడ్వాణీని రాజీనామా చేయించిన ఘనత 'సంఘ్'కు దక్కింది. మరి అటువంటి నైతిక, సైద్ధాంతిక ఆధిపత్యాన్ని ప్రస్తుత పరిస్థితుల్లో చలాయించగల శక్తి 'సంఘ్'కు ఉన్నదా? ఇదీ ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. ప్రభుత్వ నియామకాల్లోనూ, పొత్తుల నిర్ణయంలోనూ, అభ్యర్థుల ఎంపికలోనూ కీలక భూమిక నిర్వహించిన 'సంఘ్' ఇవాళ ప్రభుత్వాన్ని ప్రశ్నించగలదా, నిలదీయగలదా అన్నదే కీలక ప్రశ్న. విద్యార్థులు, యువజనుల ఆందోళనను పాలకులు పట్టించుకోవాలని, విధాన నిర్ణయాల్లో తప్పిదాలు జరిగాయని మోదీ సర్కార్ అంగీకరించాలని ఆర్ఎస్ఎస్ సర్ సంఘ్ చాలక్ మోహన్ భాగవత్ పదే పదే చెబుతున్నది. మరి ప్రభుత్వం ఎంతవరకు ఆత్మ విమర్శ చేసుకుంటున్నది? ఇది విస్మరించలేని విషయం. ఇవాళ రాహుల్‌గాంధీ సహా ప్రతిపక్ష నేతలు కొందరు బీజేపీతో సహా ఆర్ఎస్ఎస్‌ను రాజకీయాల బరిలోకి లాగి వాటి సైద్ధాంతిక స్పష్టతను ప్రశ్నిస్తున్నారు. తద్వారా ఆరెస్సెస్, బీజేపీని వారు ప్రజా న్యాయస్థానంలో నిలబెడుతున్నారనేది స్పష్టం. ప్రతిపక్షాలే కాదు, ప్రజలు కూడా 'సంఘ్', బీజేపీ మధ్య పెద్ద తేడా చూడని పరిస్థితి ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో ఆర్ఎస్ఎస్ తన భావి సైద్ధాంతిక భూమికను నిర్ణయించుకోవడంతో పాటు తన అనుబంధ విభాగమైన బీజేపీని కూడా భావి అవసరాలకు తగ్గట్లు మార్చగలదా లేదా అన్నది తేలవలసి ఉన్నది.

నిజానికి ఒక దశలో, తనకు, అర్ఎస్ఎస్ తోడ్పాటు అవసరం లేదని బీజేపీ వాదించే పరిస్థితి ఏర్పడింది. 2024 లోక్‌సభ ఎన్నికల సందర్భంలో అప్పటి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జగత్‌ప్రకాశ్ నడ్డా మాట్లాడుతూ 'మొదట్లో అంత సామర్థ్యం లేనప్పుడు ఆర్ఎస్ఎస్ అవసరం మాకు ఉండేది. ఇవాళ మా పార్టీ బాగా విస్తరించింది. తన కాళ్లమీద తాను నిలబడింది. ఇక బీజేపీ తనను తాను నిర్వహించుకోగలదు' అని స్పష్టం చేశారు. అమిత్ షా వ్యూహరచన పుణ్యమా అని ప్రపంచంలో అతి పెద్ద పార్టీగా 14 కోట్ల మంది సభ్యులతో అవతరించిన బీజేపీ ఎన్నికలను అవలీలగా గెలిచేందుకు ఒక భారీ యంత్రాంగాన్నే రూపొందించుకుంది. బీజేపీకి తిరుగులేకుండా చేసేందుకు ప్రత్యర్థి పార్టీలను నయానా భయానా వశపరుచుకోవడమో, తుత్తునియలు చేయడమో చేయగలిగింది.

## గచ్చిబౌలి పీఎస్ పరిధిలో డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టు

మొదటిపేజీ తరువాయి

నిందితుల నుంచి రూ.16.40 లక్షల విలువైన 95.41 గ్రాముల ఎండీఎంఏ, 50 గ్రాముల ఓజీ కుష్ గంజాయితో పాటు 2 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నామన్నారు.

"ఆగస్టు 11న వట్టినాగులపల్లి కింగ్‌డమ్ పబ్ రోడ్డు వద్ద డ్రగ్స్ విక్రయిస్తున్న యశ్వంత్ సాయి షణ్ముఖ్ అనే పెడ్లర్‌ను అదుపులోకి తీసుకున్నాం. విచారించగా డ్రగ్స్ మూలాలు బెంగళూరు, కేరళలో ఉన్నట్లు వెల్లడైంది. వెంటనే మా ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. ఈనెల 18న కేరళలోని త్రిస్సూర్‌లో మహమ్మద్ రజల్ అబ్దుల్ గఫూర్‌ను అరెస్ట్ చేశాం. విచారణలో ఓ నైజీరియన్ నుంచి డ్రగ్స్ తెచ్చినట్లు అతడు తెలిపాడు.

బెంగళూరులో నవీన అనే మహిళా పెడ్లర్‌ను పోలీసులు అరెస్ట్ చేశాం. ఆమె ఇంట్లో సోదాలు నిర్వహించి భారీగా మాదక ద్రవ్యాలు స్వాధీనం చేసుకున్నాం. నిందితురాలిని విచారించగా.. కేరళలో ఉండే తన స్నేహితుడు అనేశ్వర్ ద్వారా డ్రగ్స్ సేకరించి ఇక్కడ విక్రయిస్తున్నట్లు అంగీకరించింది. పట్టుబడిన నిందితులందరిపై ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేశాం. ఈ నెట్‌వర్క్‌పై దర్యాప్తు మరింత ముమ్మరంగా కొనసాగుతోంది. మాదకద్రవ్యాల సరఫరాపై ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే డయల్ 100, సైబరాబాద్ పోలీసుల వాట్సప్ నెంబర్ 8712663061కు ఫిర్యాదు చేయాలి" అని డీసీపీ సూచించారు.

## రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు.. కొండా సురేఖ కుమార్తెకు కాంగ్రెస్ నోటీసులు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి కొండా సురేఖ కుమార్తె సుస్మితా పటేల్‌కు కాంగ్రెస్ పార్టీ నోటీసులు జారీ చేసింది. దీనిపై మూడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ ఆదేశించింది. కొండా సురేఖ జన్మదిన వేడుకల్లో సుస్మిత చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధిష్ఠానం పార్టీ టికెట్ ఇవ్వకుంటే ఇండిపెండెంట్‌గా పరకాల నుంచే బరిలో దిగుతానని ఆమె అన్నారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని ఉద్దేశించి కూడా పలు విమర్శలు చేశారు. ఈ నేపథ్యంలో వివరణ కోరుతూ టీపీసీసీ నోటీసులు జారీ చేసింది.

మరోవైపు వనపర్తి నియోజకవర్గంలో ఇటీవల జరిగిన పరిణామాల నేపథ్యంలో ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డికి సైతం టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ నోటీసులు జారీ చేసింది. మూడు రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఎల్బీ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నేత జక్కిడి ప్రభాకర్‌రెడ్డిపై టీపీసీసీ సస్పెన్షన్ వేటు వేసింది. పలువురిని వ్యక్తిగతంగా దూషించడంతో ఆయన్ను సస్పెండ్ చేసింది.

## అవయవదాత కుటుంబాలకు రూ.లక్ష సాయం

మొదటిపేజీ తరువాయి

**శాసనసభలో మానవ అవయవాల మార్పిడి సవరణ బిల్లు ఆమోదం**

**బ్రెయిన్‌డెడ్ వ్యక్తుల కుటుంబాలకు ఆర్థిక సాయం పెంపు ప్రతిపాదన**

**రాష్ట్రంలో 5,920 మంది అవయవాల కోసం నిరీక్షణ**

**కొత్త నిబంధనలతో 'స్వాప్ దానం'కు చట్టబద్ధ అవకాశం**

**అమరావతి, ఆగష్టు 19 :**

జీవన్మృతుల అవయవదానానికి ముందుకొచ్చే కుటుంబాలకు ఇచ్చే ఆర్థిక సాయాన్ని రూ.10 వేల నుంచి రూ.లక్షకు పెంచే ప్రతిపాదనను ముఖ్యమంత్రి పరిశీలనకు పంపినట్లు వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. బుధవారం శాసనసభలో మానవ అవయవాల మార్పిడి సవరణ బిల్లు-2026ను ప్రవేశపెట్టగా సభ ఆమోదించింది.

చికిత్స కేంద్రాల విస్తరణ

రాష్ట్రంలో 5,920 మంది అవయవ మార్పిడి కోసం ఎదురుచూస్తున్నారని మంత్రి తెలిపారు. మార్పిడి కేంద్రాల సంఖ్యను 3 నుంచి 9కి పెంచామని, 12 బోధనాసుపత్రుల్లోనూ ఈ సేవలను విస్తరిస్తామని చెప్పారు. అర్హులైన దాతల కుటుంబ సభ్యులకు ఒప్పంద ఉద్యోగాల కల్పనను పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు.

స్వాప్ దానం, అక్రమాలపై కఠిన చర్యలు

కొత్త చట్టంతో దగ్గరి బంధువుల పరిధిని విస్తరించడంతో పాటు రెండు కుటుంబాల మధ్య 'స్వాప్ దానం'కు అవకాశం కల్పించామని వివరించారు. అవయవాల అక్రమ విక్రయాలు, వ్యాపారానికి పాల్పడితే 10 ఏళ్ల వరకు జైలు, రూ.కోటి వరకు జరిమానా విధిస్తామని మంత్రి తెలిపారు.

## రిజర్వేషన్లతో బీసీలకు న్యాయం

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, ఆగష్టు 19 :**

స్థానిక సంస్థల్లో వెనుకబడిన వర్గాలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆధ్వర్యంలో నాయకులు సంబరాలు జరుపుకున్నారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ ఎల్లప్పుడూ బీసీల అభ్యున్నతికే ప్రాధాన్యతనిస్తుందని మంత్రి పేర్కొన్నారు.

**చారిత్రాత్మక నిర్ణయం**

గతంలో ఎన్టీఆర్ 27 శాతం రిజర్వేషన్లు ఇవ్వగా, సీఎం చంద్రబాబు దానిని 34 శాతానికి పెంచారని గుర్తుచేశారు. గత ప్రభుత్వ హయాంలో తగ్గిన రిజర్వేషన్లను తిరిగి 34 శాతానికి పెంచడం చారిత్రాత్మక నిర్ణయమని ఆమె కొనియాడారు.

**పదవుల్లో ప్రాధాన్యత**

ఈ నిర్ణయంతో స్థానిక సంస్థల్లో బీసీలకు పూర్తిస్థాయిలో పదవులు లభిస్తాయని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు వీరంకి గురుమూర్తి, పేరేపి ఈశ్వర్, మల్లెల ఈశ్వర్, పలువురు నేతలు పాల్గొన్నారు.

## ప్రిన్సిపల్ రూపారెడ్డి హత్య.. 27 సార్లు పొడిచిన నిందితుడు:

మొదటిపేజీ తరువాయి

జల్సాలకు అలవాటుపడిన ఇద్దరు విద్యార్థులు ప్రిన్సిపల్ ఇంటికి దొంగతానికి వెళ్లారని చెప్పారు. ఈ క్రమంలో గోడదూకి ఇంట్లో ప్రవేశించి చోరీకి పాల్పడిన విద్యార్థిని రూపారెడ్డి గుర్తించడంతో తన వెంట తీసుకెళ్లిన కత్తితో ఆమెను హత్య చేశాడన్నారు. స్కూల్ ఫీజుల వసూళ్లు జరుగుతుండటంతో ప్రిన్సిపల్ ఇంట్లో డబ్బు ఉంటుందని భావించి ఐదు రోజుల ముందు నుంచే చోరీకి ప్లాన్ చేశారన్నారు. నల్గొండలో నిర్వహించిన మీడియా సమావేశంలో హత్య కేసు వివరాలను ఎస్పీ వెల్లడించారు.

"రూపారెడ్డి హత్య కేసుపై ఐదు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టాం. దీని వెనుక పాత నేరస్థులు, సైకోలు ఉన్నారేమోనని విచారించాం. ఆ ప్రాంతంలోని సుమారు 70 సీసీ కెమెరాలను పరిశీలించాం. వాటి ఆధారంగానే పారిపోతున్న నిందితులను గుర్తించాం. రూపారెడ్డి చివరిసారిగా ఆమె పిన్నితో మాట్లాడుతూ బాబు అనే పదం వాడారు. దీంతో ఆ దిశగా దర్యాప్తు చేపట్టాం. ఎవరితో ఆమె అలా మాట్లాడారనే విషయంపై ముందుకెళ్లాం. స్కూల్‌లో పిల్లలను కూడా అలా అంటారేమోనని అక్కడ విచారించాం. ప్రిన్సిపల్ హత్య తర్వాత నాలుగురోజులు ఆ స్కూల్‌కు సెలవులు ఇచ్చారు. రీఓపెన్ తర్వాత గైర్హాజరైన 13 మంది విద్యార్థుల గురించి ఆరా తీశాం. వారిలో ఐదుగురు పదోతరగతి విద్యార్థులు ఉన్నారు. అందులో ఇద్దరు రెండు మూడు రోజుల నుంచి డబ్బు ఖర్చు చేస్తూ జల్సాలు చేస్తున్నట్లు సమాచారం వచ్చింది. వారిని అదుపులోకి తీసుకుని విచారించాం. నిందితుల్లో ఒకరి వద్ద రూ.1.54 లక్షల నగదు, ఐఫోన్ ఉన్నట్లు గుర్తించాం. నగదు ఎక్కడిదని ప్రశ్నించగా తల్లిదండ్రులు ఇచ్చినట్లు చెప్పాడు. ఆ నోట్లపై రక్తపు మరకలు ఉన్నాయి. వాటి నమూనాలను ల్యాబ్‌కు పంపిస్తే మనిషి రక్తంగా తేలింది.

**రూపారెడ్డి**

నిందితుల్లో ఒకడు అదే స్కూల్ హాస్టల్‌లో ఉండేవాడు. గతంలో అతడి బ్యాగ్‌లో కొంత డబ్బు, సెల్‌ఫోన్ దొరకడంతో ప్రిన్సిపల్ రూపారెడ్డి, టీచర్లు మందలించి డేస్కాలర్‌గా మార్చారు. ఆ సమయంలో తల్లిదండ్రుల ముందు అతడిని మందలించారు. ఈ క్రమంలో ప్రిన్సిపల్‌పై కక్ష పెంచుకున్నాడు. నిందితుడికి ఆల్కహాల్ అలవాటు, బైక్‌లపై మోజు ఉంది. నెల క్రితం గోవా టూర్‌కి వెళ్లాడు. ఎలాగైనా డబ్బు సంపాదించాలనే ఆశతో ఐదురోజుల ముందు నుంచే రూపారెడ్డి ఇంట్లో దొంగతనానికి ప్లాన్ వేసుకున్నారు. సమీపంలోని సీసీ కెమెరాలను పరిశీలించారు. ఏ సమయంలో చోరీ వెళ్లాలనే విషయాలపై చర్చించుకున్నారు. ఈనెల 11న స్కూల్ నుంచి వచ్చిన తర్వాత నిందితులు ఇద్దరూ కలిసి ప్రిన్సిపల్ ఇంటికి వెళ్లారు. అందులో ఒకరు మాస్క్ పెట్టుకుని గోడదూకి లోపలికి వెళ్లాడు. ఈ క్రమంలో మాస్క్ ఊడిపోవడం, ప్రిన్సిపల్ గుర్తుపట్టడంతో ఆమెను హత్య చేశాడు. 27 సార్లు కత్తితో పొడిచాడు. ఆ సమయంలో ఆమె ఫోన్ కిందపడటంతో దాన్ని తీసుకెళ్లిపోయారు. నిందితుల నుంచి రూ.1.54 లక్షల నగదుతో పాటు ఐఫోన్, రూపారెడ్డి మొబైల్‌ను స్వాధీనం చేసుకున్నాం. నిందితులు మైనర్లు అయినందున వారిని జువైనల్ జస్టిస్ బోర్డుకు పంపిస్తాం" అని ఎస్పీ వివరించారు.

## 22ఏ భూముల అంశం..

### పొంగులేటిని బర్తరఫ్ చేయాలి: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: ప్రభుత్వం మెడలు వంచి ప్రజల ఆస్తులకు రక్షణగా ఉంటామని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. 22ఏ నిషేధిత భూముల జాబితా అంశంపై తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 30, 40 ఏళ్లుగా లేని సమస్య ఇప్పుడే ఎందుకు వస్తోందని ప్రశ్నించారు.

"22ఏ జాబితా నుంచి తొలగించి రిజిస్ట్రేషన్లు చేసి మళ్లీ 22ఏ జాబితాలో పెట్టారట. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటికి రియల్ ఎస్టేట్ తెలిస్తే.. బీఆర్ఎస్‌కు పోరాటం తెలుసు. సమస్యను పరిష్కరిస్తారా.. ప్రజల కాళ్ల కింద నలిగిపోతారా?ఒక్క ఎకరా కూడా 22ఏ కింద పెట్టలేదని 10 రోజుల క్రితం పొంగులేటి చెప్పారు. ఇప్పుడు అధికారులు తప్పు చేశారంటున్నారు.

నిషేధిత జాబితా గురించి 4 నెలల క్రితమే సీఎం రేవంత్‌కు చెప్పానని మంత్రి కోమటిరెడ్డి చెప్పారు. ఆయన చెప్పినపుడే సీఎం ఎందుకు స్పందించలేదు?రేవంత్, పొంగులేటికి తెలిసే జరిగిందని స్పష్టంగా అర్థమవుతోంది. కోట్లాది ప్రజల ఆస్తులను ఇలా పెట్టే ధైర్యం అధికారులకు ఉంటుందా?చీటికి మాటికి విచారణలు చేసే రేవంత్‌రెడ్డి.. దీనిపై ఎందుకు స్పందించడం లేదు?సీఎంకు సంబంధం లేకపోతే పొంగులేటిని బర్తరఫ్ చేయాలి. 22ఏలో ఏయే భూములు పెట్టారో వాటిని తొలగిస్తే సరిపోతుంది. ప్రభుత్వం స్పందించకపోతే సీఎం ఇంటిని ముట్టడిస్తాం" అని హరీశ్‌రావు హెచ్చరించారు.

## అంతరిక్ష పరిశోధనల్లో చైనా మరో కీలక ముందడుగు

మొదటిపేజీ తరువాయి

అంతరిక్ష పరిశోధనల్లో చైనా మరో కీలక ముందడుగు వేసింది. 'జూక్-3' (ఘ్ష్ఱబనబవ-3) రాకెట్‌ను విజయవంతంగా నిర్దేశిత కక్ష్యలోకి పంపి.. తొలి దశ విడిపోయిన అనంతరం తిరిగి భూఉపరితలంపై స్వాధీనం చేసుకుంది. బుధవారం డోంగ్‌ఫెంగ్ వాణిజ్య అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి ఈ ప్రయోగం చేపట్టింది.

దాదాపు 66.1 మీటర్ల పొడవైన ఈ రాకెట్ మొదటి దశ తొమ్మిది ఇంజిన్లు కలిగి ఉంది. ప్రయోగం అనంతరం తొలి దశ విడిపోయి గాన్సు ప్రావిన్స్‌లోని మిన్‌చిన్ కౌంటీలో సురక్షితంగా ల్యాండ్ అయింది. రాకెట్ తొలి దశను చైనా తిరిగి స్వాధీనం చేసుకోవడం ఇది రెండోసారి అయినప్పటికీ.. భూమిపై విజయవంతంగా ల్యాండ్ చేయడం ఇదే తొలిసారి. ఈ ఏడాది జులై 10న 'లాంగ్ మార్చ్-10బీ' రాకెట్ తొలి దశ సముద్రంలో ల్యాండ్ అయింది. తాజా ప్రయోగంలో భూ ఉపరితలంపైనే స్వాధీనం చేసుకున్నారు. అమెరికాకు చెందిన స్పేస్‌ఎక్స్(ూజుఝుఘవశ), బ్లూ ఆరిజిన్ (దీశ్రీబవ ూతీఱస్త్రఱఅ) సంస్థలు 2015 నుంచే రాకెట్ తొలి దశలను తిరిగి ల్యాండ్ చేసి పునర్వినియోగిస్తున్నాయి. రాకెట్ పునర్వినియోగం వల్ల ప్రయోగాల వ్యయాన్ని గణనీయంగా తగ్గించే అవకాశం ఉంది.

## కుటుంబం గురించే ఎక్కువ చెప్పా కానీ..:

మొదటిపేజీ తరువాయి

దశాబ్దాలపాటు ప్రజా జీవితంలో ఉన్న కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియాగాంధీ .. తన వ్యక్తిగత జీవితం గురించి తొలిసారి మనసు విప్పనున్నారు. 'బిలాంగింగ్: ఎ జర్నీ ఆఫ్ లవ్' పేరిట తన ఆత్మకథను తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. అది నవంబర్ 10న ప్రచురితం కానుంది. ఈ నేపథ్యంలో సోనియా మాటలను ప్రచురణకర్త అల్‌ఫ్రెడ్ గుర్తుచేసుకున్నారు.

సోనియా అనూహ్యంగా రాజకీయాల్లోకి ప్రవేశించారు. అప్పటివరకు ప్రజాజీవితానికి దూరంగా ఉన్న తనను.. హృదయవిదారక ఘటనలు, నష్టాలు రాజకీయాలవైపు లాగాయని సోనియా గుర్తుచేసుకున్నారు. ఈ ఆత్మకథ రాయడం, తన మనసులోతుల్లో దాచుకున్న అనుభవాలను రాబట్టడం అంత సులువుగా జరగలేదన్నారు. తన ప్రయాణంలోని ఆనందాలు, నిరాశల సమాహారమే ఈ పుస్తకం అని పేర్కొన్నారు.

మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జీవిత భాగస్వామిగా, కాంగ్రెస్ పార్టీ అగ్రనేతగానే సోనియాగాంధీ అందరికీ సుపరిచితురాలు. రాజీవ్‌తో ప్రేమ, పెళ్లి, భారత్‌కు రావడం, ఇలా తన జీవితానికి సంబంధించి ఎన్నో విశేషాలను ఈ పుస్తకం రూపంలో సోనియా (ూశీఅఱa +ఘaఅస్త్రఱ) వెల్లడించనున్నారు. తన అత్త, మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హత్య, ఆ తర్వాత భర్త రాజీవ్‌గాంధీ హత్య తన జీవితాన్ని ఎలా మార్చాయో పుస్తకంలో ప్రస్తావించారు.

## గ్రూప్-1 నియామకాల్లో భారీ అక్రమాలు

మొదటిపేజీ తరువాయి

**ఓఎంఆర్ స్లిప్పుల ట్యాంపరింగ్**

ఓఎంఆర్ స్లిప్పుల్లో భారీగా మార్పులు చేర్పులు జరిగాయని, వైట్నర్ వాడినట్లు ఫోరెన్సిక్ నివేదికలు స్పష్టం చేస్తున్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. అనేక పత్రాలపై సంతకాలు కూడా లేకపోవడం అక్రమాలకు పరాకాష్ట అని విమర్శించారు.

**సీసీ కెమెరాలు లేని గదులు**

పేపర్లు దిద్దే ప్రాంతాల్లో రోజుశ్రీవఅం తరబడి సీసీ కెమెరాలు లేకుండా మొబైల్ ఫోన్లను అనుమతించారని వివరించారు. పరీక్ష రాసిన అభ్యర్థిని సైతం ఎగ్జామినర్‌గా నియమించిన ఘోరాలు వెలుగుచూశాయని తెలిపారు.

**పటిష్ట వ్యవస్థల రూపకల్పన**

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కమిషన్‌లో కట్టుదిట్టమైన వ్యవస్థను ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. వ్యవస్థల పట్ల ప్రజల్లో విశ్వాసం పునరుద్ధరించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.

**కఠిన చర్యలకు నిర్ణయం**

ఈ కుంభకోణంపై పూర్తిస్థాయిలో విశ్లేషించి చట్టపరమైన తదుపరి చర్యలు తీసుకుంటామని చంద్రబాబు స్పష్టం చేశారు. యువత భవిష్యత్తును నాశనం చేసిన వారు ఎంతటి వారైనా శిక్ష తప్పదని హెచ్చరించారు.

## త్యాగం మీది... అండ మాది

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు శాసన సభ ఆవరణలో నిర్వాసిత కుటుంబాలకు రూ.200 కోట్ల చెక్కును అందజేశారు. ఇప్పటి వరకూ వెలిగొండ నిర్వాసిత కుటుంబాలకు ప్రభుత్వం రూ.518 కోట్లను పరిహారంగా అందించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... ప్రాజెక్టుల నిర్మాణం కోసం రైతులు, నిర్వాసితులు చేసిన త్యాగాలను ప్రభుత్వం గుర్తిస్తోందని వ్యాఖ్యానించారు. మిగతా పరిహారం సొమ్మునూ త్వరలోనే విడుదల చేస్తామని తెలిపారు. వెలిగొండ నిర్వాసితులను ఆదుకున్నది తమ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. మంచి చేసే ప్రభుత్వాలను గుర్తించాలని అన్నారు. భూములు, ఇళ్లను కోల్పోయిన తమకు ప్రభుత్వం అండగా నిలిచి పరిహారం అందించడం పట్ల నిర్వాసితులు సంతోషం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజా ప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు.

**రూ.518 కోట్ల మేర పరిహారం అందజేత**

వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా సర్వం కోల్పోతున్న బాధితులకు అన్ని విధాలా అండగా నిలిచేలా ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. సొంతంగా ఇళ్లు నిర్మించుకున్నందుకు గానూ ఓటీఎస్ కింద 2,557 కుటుంబాలకు ప్రభుత్వం రూ.318 కోట్ల మేర పరిహారం ఇప్పటికే చెల్లించింది. మరో 1,600 కుటుంబాలకు ఓటీఎస్ కింద రూ.200 కోట్లు పరిహారానికి సంబంధించి చెక్కును బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వాసితులకు అందించారు. దీంతో నిర్వాసితులకు ఇప్పటి వరకు పరిహారం కింద 4,157 కుటుంబాలకు రూ.518 కోట్లను ప్రభుత్వం చెల్లించినట్టైంది. నిర్వాసితుల కోసం 7 పునరావాస కాలనీల్లో ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. వేములకోట మినహా మిగిలిన 6 కాలనీల్లో మౌలిక సదుపాయాల పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయి. దీంతో ప్రాజెక్టు నిర్వాసిత కుటుంబాలు ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో నిర్మించిన ఇళ్లకు తరలి వెళ్తున్నాయి.

## మేయర్, మున్సిపల్ చైర్మన్‌లకు ప్రత్యక్ష ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, ఆగష్టు 19 :**

ఆంధ్రప్రదేశ్‌లో మేయర్, మున్సిపల్ చైర్మన్‌ల ఎంపికకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించేందుకు వీలు కల్పించే పురపాలక శాసనములు 4వ సవరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపింది. ఈ బిల్లును పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ సభలో ప్రవేశపెట్టారు. 2005 నుంచి కొనసాగుతున్న పరోక్ష ఎన్నికల విధానంలో మార్పులు చేస్తూ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

**బలమైన ప్రజామోదం, వేగవంతమైన నిర్ణయాలు**

ప్రజలే నేరుగా ఎన్నుకోవడం వల్ల నాయకత్వానికి బలమైన ప్రజామోదం ఉంటుందని మంత్రి తెలిపారు. దీనివల్ల వేగంగా నిర్ణయాలు తీసుకోవడంతో పాటు రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పట్టణ ప్రణాళిక వంటి దీర్ఘకాలిక అభివృద్ధి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు వీలవుతుందని వివరించారు.

**సమన్వయం, అభివృద్ధికి ప్రోత్సాహం**

వివిధ ప్రభుత్వ శాఖల మధ్య మెరుగైన సమన్వయంతో పనులు వేగవంతం అవుతాయని మంత్రి పేర్కొన్నారు. పట్టణాల్లో పెట్టుబడులు, పరిశ్రమలు, పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి, రాజకీయ ప్రభావం తగ్గించి సమర్థవంతంగా పాలన అందించేందుకు ఈ చట్ట సవరణ దోహదపడుతుందని తెలిపారు.

# అక్రమ నిర్మాణాలపై “తగ్గేదేలే” : వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

- గత పాలకవర్గం అక్రమాలను త్వరలోనే బయటపెడతాం
- 9వ వార్డు కౌన్సిలర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం
- గత అనుభవంతో సలహాలు సూచనలు ఇస్తారనుకుంటే ప్రజలముందు చులకన అవుతున్నారు
- ఆమ్యామ్యాల అలవాటు గత పాలకవర్గానిదే... మాది పారదర్శక పాలన
- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌పై అనుచిత విమర్శలు చేస్తే సహించేది లేదు
- అక్రమ కట్టడాల వెనుక ఉన్నది ఎవరో వేములవాడ ప్రజలకు తెలుసు
- కలెక్టర్ ఫిర్యాదుల ఆధారంగానే కూల్చివేతలు... ప్రభుత్వ నిబంధనల మేరకే చర్యలు
- ఓర్వలేకే ప్రస్తుత పాలకవర్గంపై ప్రతిపక్షాల దుష్ప్రచారం: మున్సిపల్ చైర్మన్
- నేడు వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో మీడియా సమావేశం

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 19

వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు గత మున్సిపల్ పాలకవర్గం, అక్రమ నిర్మాణాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వంలో పనిచేసిన అనుభవంతో ప్రస్తుత పాలకవర్గానికి అమూల్యమైన సలహాలు, సూచనలు ఇస్తారని భావిస్తే, పాలకవర్గంపై లేనిపోని నిందలు వేస్తూ కాలయాపన చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఇటువంటి అసత్య ప్రచారాల వల్ల సదరు నాయకులు ప్రజల ముందు చులకన అవుతున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో ఐదేళ్ల కాలంలో జరిగిన అక్రమ కట్టడాలు, ఇచ్చిన అనుమతుల వివరాలను పూర్తి స్థాయిలో బయటకు తీసి ప్రజల ముందు ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు. గత కొద్దిరోజులుగా ప్రస్తుత పాలకవర్గంపై 9వ వార్డు కౌన్సిలర్ చేస్తున్న అసత్య ప్రచారాలను చైర్మన్ తీవ్రంగా ఖండించారు. జగిత్యాల బస్టాండ్ ప్రాంతంలో ఒక నిర్మాణదారునికి మున్సిపాలిటీ నుంచి అనుమతి ఒకచోట ఇస్తే, అతను మరొక చోట నిబంధనలకు విరుద్ధంగా ఇల్లు నిర్మించారని తెలిపారు. దీనిపై ఫిర్యాదు రాగానే వెంటనే స్పందించి నోటీసులు జారీ చేశామని, అంతేకాకుండా ఈ నెల 3వ తేదీన ఆ నిర్మాణ అనుమతిని కూడా రద్దు చేయడం జరిగిందని విలేకరులకు వివరించారు. కొంతమంది ఈ అనుమతుల రద్దు తమ వల్లే జరిగిందంటూ గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.అక్రమ నిర్మాణాలకు పర్మిషన్లు ఇవ్వడంలో తమ పాలకవర్గం ఎలాంటి లోపాయికారీ ఒప్పందాలు చేసుకోలేదని పుల్కం రాజు స్పష్టం చేశారు. గత పాలకవర్గంలో పనిచేసిన వారే ఇటువంటి ఒప్పందాలు చేసుకుని, ఆమ్యామ్యాలకు అలవాటు పడి ఉండవచ్చని చమత్కరించారు. తమకు అలాంటి ఆమ్యామ్యాలు అలవాటు లేదని, పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం మాత్రమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. 11వ వార్డులో జరుగుతున్న అక్రమ కట్టడాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారమే మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు.కొందరు వ్యక్తులు కేవలం వ్యక్తిగత సానుభూతి పొందేందుకే స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌పై అనుచిత వ్యాఖ్యలతో విమర్శలు చేస్తున్నారని పుల్కం రాజు మండిపడ్డారు. తమ నేతపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. వేములవాడ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులే అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఆ ఫిర్యాదుల ఆధారంగానే అధికారులు పట్టణంలోని అక్రమ నిర్మాణాలపై



చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అలాంటప్పుడు ఒక నిర్మాణదారుడు స్థానిక ఎమ్మెల్యే వల్ల తమకు ప్రాణభయం ఉందని మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఈ అక్రమ నిర్మాణాల కుట్ర వెనుక ఎవరి హస్తం ఉందో వేములవాడ పట్టణ ప్రజలందరికీ బాగా తెలుసని చైర్మన్ వ్యాఖ్యానించారు. గత ఐదేళ్ల మున్సిపల్ పాలనలో అనేక అక్రమ కట్టడాలు జరిగాయని, ఆ వ్యవహారాలన్నింటినీ త్వరలోనే పూర్తి ఆధారాలతో సహా బయటకు తీస్తామని స్పష్టం చేశారు. ప్రతిపక్ష కౌన్సిలర్లు చెప్పే మాటలను నమ్మే పరిస్థితిలో వేములవాడ ప్రజలు లేరని, వారి ప్రవర్తన చూస్తుంటే దొంగే దొంగ అన్నట్లుగా ఉందని విమర్శించారు. వేములవాడ పట్టణాన్ని తమ సొంత కుటుంబంగా భావిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నామని పుల్కం రాజు తెలిపారు. స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పూర్తి సహకారంతో పట్టణ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే కొందరు ప్రస్తుత పాలకవర్గంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తమ పాలకవర్గం ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా పూర్తి పారదర్శకమైన పాలనను ప్రజలకు అందిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాల కూల్చివేతలు కేవలం ప్రభుత్వ నిబంధనలకు లోబడి, చట్టప్రకారమే జరుగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు.

# పేకాట స్థావరాలపై జిల్లా టాస్కోఫోర్స్ పోలీసులు ఆకస్మిక దాడులు.

- 06మందిపై కేసు నమోదు..9,900/- రూ.,06 మొబైల్ ఫోన్లు,52 పేక ముక్కలు స్వాధీనం.
- అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.

రాజన్న సిరిసిల్ల జిల్లా / ప్రజాదివాస్ ఆగస్టు 19

సిరిసిల్ల పట్టణ పరిధిలోని కొత్త బస్టాండ్ సమీపంలోని ఆర్టీసీ కార్ వాషింగ్ సెంటర్ వద్ద నమిలికొండ నర్సయ్య అనే వ్యక్తి ఒక ఇల్లు కిరాయి తీసుకొని అక్రమంగా డబ్బులు పందెంగా పెట్టుకొని పేకాట అడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం రోజు రాత్రి టాస్కోఫోర్స్ ఎస్.ఐ అనిల్ ఆధ్వర్యంలో టాస్కోఫోర్స్ సిబ్బందిస్ పట్టణ పోలీసులు తనిఖీలు నిర్వహించగా పేకాట ఆడుతున్న 06 మందిని అదుపులోనికి తిసుకొని




వారి వద్ద 9,000/- రూపాయలు, 06 మొబైల్ ఫోన్లు,52 పేక ముక్కలు స్వాధీనం చేసుకొని సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో అప్పజెప్పగా కేసు నమోదు చేయడం జరిగిందని టాస్కోఫోర్స్ సి.ఐ నటేష్ తెలిపారు.జిల్లాలో ఎక్కడైనా పేకాట, జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, వాటికి స్థావరాలు ఏర్పాటు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం పోలీస్ వారికి అందించి పోలీస్ వారికి సహకరించాలని తెలిపారు.

నిందుతుల వివరాలు:

1.వొల్లాల రమేష్,వయస్సు 47 సం, సర్దార్‌నగర్, సిరిసిల్ల.
2.పెరాల కరుణాకర్ రావు, తండ్రి గోపాల్ రావు, వయస్సు 52 సం., హుజురాబాద్.
3.నమిలికొండ నర్సయ్య, వయస్సు 41 సం., పోతిరెడ్డిపల్లి గ్రామం, ఎల్లారెడ్డిపేట మండలం. 4.ముత్యాల అఖిల్,వయస్సు 34 సం.,కోరుట్ల బస్టాండ్ సమీపం, వేములవాడ. 5.మెరుగు లక్ష్మణ్ వయస్సు 48 సం., పల్లె నిజామాబాద్, కోనరావుపేట మండలం. 6.గుండా సంతోష్,వయస్సు 43 సంవత్సరాలు, వెంకంపేట, సిరిసిల్ల.

# శుద్ధ జల కేంద్రంను ప్రారంభించిన గ్రామపంచాయతీ పాలకవర్గం...

- సురక్షితమైన నీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- సర్పంచ్ , ఉప సర్పంచ్ ...
- మల్లారపు జ్యోత్స్న అరుణ్ కుమార్, నరేష్ కుమార్



వీర్నపల్లి ఆగస్టు 19 ప్రజా దివాస్

వీర్నపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శుద్ధ జల కేంద్రాన్ని సర్పంచ్ మల్లారపు జ్యోత్స్న అరుణ్ కుమార్, పాలక వర్గంతో కలిసి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలకు పరిశుభ్రమైన, సురక్షితమైన తాగునీటిని అందించాలనే లక్ష్యంతోనే ఈ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని తెలిపారు. ప్రతీ ఒక్కరూ శుద్ధి చేసిన తాగునీటినే ఉపయోగిస్తూ, ఆరోగ్య సూత్రాలు పాటిస్తూ వ్యాధుల బారిన పడకుండా ఉండాలని సూచించారు. ఈ కేంద్రాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్, సెస్ డైరెక్టర్ మల్లేశం, ఏఎంసి వైస్ చైర్మన్ లక్ష్మన్, వార్డు సభ్యులు సంజీవ్, గిరేమియా, పద్మయ్య, గ్రామ పెద్దలు దేవయ్య, లింబయ్య, దేవయ్య, రాజు, రాములు, లక్ష్మి రాజం, ఎల్లం, లచ్చయ్య, నర్సింగం, నర్సయ్య , స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో నూతన డొనేషన్ కౌంటర్ల ప్రారంభం



వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 19

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి దేవాలయంలో డొనేషన్ కౌంటర్ మరియు ప్రోటోకాల్ కార్యాలయం పక్కన ప్రచార శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శాశ్వత పూజల డొనేషన్ కౌంటర్లను ఈరోజు ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి గారు, డీఈఓ శ్రీ నవీన్ కుమార్ గారు, ఈ ఈ రాజేష్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన కౌంటర్లకు శుభారంభం చేశారు. కౌంటర్ ప్రారంభోత్సవం సందర్భంగా ఆలయ ఈవో శ్రీమతి ఎల్. రమాదేవి గారు రూ. 1,116, అలాగే ఈ ఈ రాజేష్ గారు రూ. 1,116 విరాళాన్ని అందజేసి కోసం తొలి డొనేషన్లు నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు. ఈ వివరాలను శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ప్రజాసంబంధాల అధికారి (పీఆర్ఓ) పెరిక శ్రీనివాస్ వెల్లడించారు.

# జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం రాజన్న సిరిసిల్ల పత్రికా ప్రచురణ నిమిత్తం



కోనరావుపేట మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 19

ధర్మారం సబ్ సెంటర్‌లో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్, కోనరావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ధర్మారం సబ్ సెంటర్‌లో నిర్వహించిన యూనివర్సల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ (ఖఞా) సెషన్‌ను బుధవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వ్యాక్సినేషన్ కార్యక్రమం అమలు తీరు, చిన్నారులకు అందిస్తున్న టీకాలు, టీకాల నిల్వ మరియు నిర్వహణ, టీకాల రికార్డుల నిర్వహణ తదితర అంశాలను ఐవీడఞా పరిశీలించారు. అర్హులైన ప్రతి చిన్నారికి నిర్ణీత షెడ్యూల్ ప్రకారం అన్ని టీకాలు అందేలా సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అలాగే, టీకాల ప్రాధాన్యతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, టీకాలు వేయించుకోవడంలో ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా ప్రజలను చైతన్యపరచాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో టీకాల కార్యక్రమాన్ని మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇమ్యునైజేషన్ ప్రోగ్రామ్ అధికారి డా. సంపత్ కుమార్, ఎజజవీ నవీన, ాచీవీలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి రాజన్న సిరిసిల్ల

# తెర్లుమద్ది గ్రామంలో రైతు బజార్‌కు సర్వం సిద్ధం

ముస్తాబాద్ / ఆగస్టు 19 ప్రజా దివాస్




తెర్లుమద్ది గ్రామ ప్రజలకు నాణ్యమైన కూరగాయలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు స్థానిక రైతులకు నేరుగా వినియోగదారులకు తమ ఉత్పత్తులను విక్రయించే అవకాశం కల్పించేందుకు తెర్లుమద్ది గ్రామంలో కూరగాయల రైతు బజార్‌ను ఏర్పాటు చేశారు. రైతు బజార్ అమ్మకాలకు సిద్ధంగా ఉందని గ్రామ సర్పంచ్ దుర్గమ్మ తెలిపారు. ఇకపై గ్రామంలో కూరగాయలు పండించే రైతులు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా తమ పంటలను నేరుగా ప్రజలకు విక్రయించుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. ఉదయం, మధ్యాహ్నం వేళల్లో రైతులు తమ కూరగాయలను రైతు బజార్‌లో విక్రయించుకునే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. గ్రామ రైతులకు, ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ సౌకర్యాన్ని ఏర్పాటు చేసిన సర్పంచ్ దుర్గమ్మతో పాటు పాలకవర్గ సభ్యులను గ్రామ ప్రజలు అభినందించారు. రైతులకు మంచి ధర, ప్రజలకు తాజా కూరగాయలు అందేలా రైతు బజార్‌ను ప్రజలు సద్వినియోగం,చేసుకోవాలని వారు కోరారు

# మాజీ ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావును హౌస్ అరెస్ట్ ను తీవ్రంగా ఖండిస్తున్నాం

ముస్తాబాద్/ ఆగస్టు 19 ప్రజా దివాన్



ముస్తాబాద్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బొంపల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ రైతు బంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్ రావు మాట్లాడుతూ అభివృద్ధిలో భాగంగా నిర్మించిన టీమ్స్ హాస్పిటల్ ను సందర్శించుట కొరకు మాజీ ఆరోగ్య శాఖ మంత్రి మంత్రి హరీష్ రావు పిలుపునియ్యడంతో హరీష్ రావును కోకాపేటలోని వారి నివాసంలో హౌస్ అరెస్ట్ చేయడాన్ని ముస్తాబాద్ మండలం భారత రాష్ట్ర సమితి పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నాము.నర్సంపేటలో అర్ధరాత్రి - సర్కార్- పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డి - విగ్రహాన్ని తొలగించడం ఏమిటని ప్రశ్నిస్తున్నాం..? ఇదేవిధంగా మీరు ప్రజావ్యతిరేకత విధానాలతో వెళితే మీకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరిస్తూ అబద్ధం పునాదుల పైన వచ్చిన కాంగ్రెస్ పార్టీ వైఖరిని.విధానాలను గమనించగలరని ప్రజలను కోరుచున్నాము.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ముస్తాబాద్ మాజీ పట్టణ అధ్యక్షులు రాచమడుగు సంతోష్ రావు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మెంగాని మనోహర్.ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు శీలం స్వామి, నాయకులు కోడె శ్రీనివాస్,జాంగిర్,శివ కేశవ ఆలయ చైర్మన్ శేరయ్య,యూత్ నాయకుడు మీడిదొడ్డి యాదగిరి, పల్లె సత్యం గౌడ్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మహిళ భద్రతపై విద్యాసంస్థలు, పని ప్రదేశాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు: జిల్లా షీ టీమ్.

**- సోషల్ మీడియాలో అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.**






ముస్తాబాద్ / ఆగస్టు 19 ప్రజా దివాన్

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ ప్రతి రోజూ ప్రభుత్వ విద్యాసంస్థలు, మహిళలు పని చేసే ప్రదేశాలను సందర్శిస్తూ గుడ్ టచ్ / బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో చట్టం, సైబర్ క్రైమ్ ,(1930 ), ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టం (జుూూ) 112 , మరియు టీ - సేఫ్ షీ టీమ్ సేవలు, మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోంది.ఈకార్యక్రమంలో భాగంగా షీ టీమ్ బృందం ఈరోజ,ముస్తాబాద్ మండలం ,పోతుగల్ గ్రామంలోని జెడ్ పి హెచ్ ఎస్, ఎంపీపీ ఎస్ , బంధనకల్ గ్రామంలోని జెడ్ పి హెచ్ ఎస్ ,ఎంపీపీ ఎస్ పాఠశాలలను సందర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించి,వేధింపులకు గురైతే నిర్భయంగా షీ టీమ్ నెంబర్ 87126 56425 కు ఫిర్యాదు చేయాలని,నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని , ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని సూచించారు.సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులకు ఎవరు కూడా స్పందించకూడదని,గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకోవొద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ ప్రమీల, రవి. సిబ్బంది శ్రీలత, ప్రియాంక, శ్రీనివాస్‌తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భూముల రీసర్వే పకడ్బందీగా పూర్తి చేయాలి
# ఆయా గ్రామాల వాసులకు సమాచారం ఇవ్వాలి

**- తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- భూముల రీ సర్వేపై రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష**

రాజన్న సిరిసిల్ల జిల్లా / ప్రజాదివాన్ ఆగస్టు 19

జిల్లాలో భూముల రీసర్వే పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.భూముల రీసర్వే ప్రక్రియ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. భూముల రీ సర్వే ప్రక్రియ, వివిధ అంశాలపై తహసీల్దార్లకు జిల్లా కలెక్టర్ పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు.జిల్లాలో చేపట్టిన భూముల రీసర్వేలో భాగంగా ఇప్పటి వరకు గంభీరావుపేట మండలం శ్రీనివాసపురం, కోనరావుపేట మండలం లచ్చపేట, వేములవాడ మండలం చంద్రగిరి, చందుర్తి మండలం అనంతపల్లి గ్రామాల్లో చేపట్టిన సర్వే పూర్తయిందని అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. ప్రస్తుతం మరో పది గ్రామాల్లో సర్వే మొదలు పెట్టామని తెలిపారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఇప్పటికే సర్వే చేసిన గ్రామాలకు సంబంధించిన రికార్డులు ఆయా మండలాల తహసీల్దార్లకు అందజేయాలని ఆదేశించారు. మిగతా గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ వేగవంతం చేసేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్ళాలని సూచించారు.భూముల వివరాలను క్షేత్ర స్థాయిలో పక్కాగా సేకరించాలని, రోజూ వారీగా లక్ష్యం నిర్దేశించుకుని, రీ సర్వే పూర్తి పారదర్శకతతో చేయాలని సూచించారు. గ్రామాల్లో సర్వే చేసే ముందు జీపీఓలు, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శుల ద్వారా ఏ ఏ సర్వే నంబర్ భూముల సమాచారం ముందుగా ఆయా గ్రామాల్లో చేరవేయాలని ఆదేశించారు. గ్రామ సరిహద్దుల రీ సర్వే, ఇతర పనులను తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో





పరిశీలించాలని సూచించారు. అలాగే ప్రభుత్వ శాఖల భూముల వివరాలను సంబంధిత శాఖల అధికారులకు అందజేయాలని తెలిపారు. సర్వే కు సంబంధించిన పూర్తి వివరాలు క్షేత్రస్థాయి, రికార్డులలో పరిశీలించిన తర్వాత మిగతా ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, ఆయా మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# క్షణికావేశంలో మాట్లాడాను..
# తమ్ముడిగా భావించి క్షమించండి!

**- సాయినగర్ భవన నిర్మాణ వివాదంపై స్పందించిన ఇంటి యజమాని చేపూరి మధుకర్**

**- మున్సిపల్ అనుమతి కోసమే ఆన్లైన్ ఫీజు రూ. 1.80 లక్షలు చెల్లించిన ఇంటి పునర్నిర్మాణానికి అవకాశం ఇవ్వండి..**

**- మున్సిపల్ అధికారులు, పాలకవర్గానికి బాధితుడి విజ్ఞప్తి**

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 19

వేములవాడ పట్టణంలో అనుమతి లేకుండా చేపట్టిన నివాస గృహ నిర్మాణాలపై మున్సిపల్ అధికారులు మంగళవారం చర్యలకు పూనుకున్నారు. పట్టణంలోని 25వ వార్డు సాయినగర్ నివాసి చేపూరి మధుకర్ నిర్మిస్తున్న భవనాన్ని డిస్మాంటిల్ చేసేందుకు అధికారులు ప్రయత్నించిన సమయంలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ క్రమంలో భవన యజమాని మధుకర్ తన కుటుంబ సభ్యులతో కలసి అధికారుల చర్యలను అడ్డుకున్నారు. ఆ సమయంలో తీవ్ర ఆగ్రహానికి గురైన మధుకర్ స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారు.ఈ ఘటనపై గురువారం స్పందించిన చేపూరి మధుకర్, తాను చేసిన వ్యాఖ్యల పట్ల పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. ఆ క్షణంలో తీవ్ర ఒత్తిడి, ఆవేశంలో సహనం కోల్పోయి మాట్లాడానని, తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు తెలిపారు. తనపై దయ ఉంచి ఒక తమ్మునిగా భావించి క్షమించాలని, నూతన ఇంటి నిర్మాణానికి సహకరించాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను ఆయన వేడుకున్నారు.తన పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన ఇల్లు బాగా శిథిలావస్థకు చేరడంతోనే నాలుగు నెలల క్రితం దానిని కూల్చివేసినట్లు మధుకర్ వివరించారు. తన తండ్రి పేరిట రెండు ఇంటి నంబర్లు నమోదు కావడం వల్ల, ఏ నంబర్‌పై అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలో తెలియక కొంత ఆలస్యం జరిగిందని పేర్కొన్నారు. పాత ఇంటి





స్థానంలోనే నూతన భవనాన్ని నిర్మించుకుంటున్నామని, దీనికి సంబంధించి మున్సిపల్ నిబంధనల ప్రకారం రోడ్డు ఎఫెక్ట్ టాక్స్ చెల్లించడమే కాకుండా, రూ. 1,80,000 ఆన్‌లైన్ రుసుమును కూడా చెల్లించి అనుమతి కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఈ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు మరియు పాలకవర్గం మానవతా దృక్పథంతో స్పందించి, భవన పునర్నిర్మాణానికి అవకాశం కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ స్థలాల్లో ఆలయ టెండర్ల..? బీజేపీ కౌన్సిలర్ల ఫైర్..

**- మున్సిపల్ రోడ్లపై చెప్పుల స్టాండ్లు..**

**- ఆదాయానికి గండి కొడుతున్నారంటూ ఆరోపణ**

**- రోడ్లపై ఏర్పాటు చేసిన పాదరక్షల స్టాండ్లను తొలగించాలని డిమాండ్..**

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 19

మున్సిపల్ స్థలాలను వినియోగించుకుంటూ రాజన్న ఆలయ అధికారులు టెండర్లు నిర్వహించారని , తద్వారా మున్సిపాలిటీకి రావాల్సిన ఆదాయానికి గండిపడుతోందని బీజేపీకి చెందిన ఎనిమిది మంది కౌన్సిలర్లు ఆరోపించారు. మున్సిపల్ రోడ్లపై ఏర్పాటు చేసిన పాదరక్షల స్టాండ్లను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. బుధవారం వేములవాడ పట్టణంలోని శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ పరిసరాల్లో వారు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ.. ఆలయ అధికారులు నిర్వహించిన పాదరక్షల టెండర్ సుమారు రూ.36 లక్షలకు ఖరారైందని తెలిపారు. అయితే టెండర్‌కు సంబంధించిన ప్రత్యేక స్థలం లేకపోవడంతో మున్సిపల్ రోడ్లపైనే షెడ్ల మాదిరిగా స్టాండ్లు ఏర్పాటు చేసి నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ఆలయ పరిసరాల్లో నాలుగైదు స్టాల్స్ ఏర్పాటు చేయడంతో మున్సిపల్ పరిధిలోని రోడ్లు, స్థలాలు ప్రైవేటు వ్యాపార కార్యకలాపాలకు వినియోగిస్తున్నారని పేర్కొన్నారు.ఆలయ గోడలకు ఆనుకొని పాదరక్షల స్టాండ్లు ఏర్పాటు చేయడం వల్ల పరిసరాల పరిశుభ్రత దెబ్బతింటోందని, భక్తుల రాకపోకలకు కూడా ఇబ్బందులు కలుగుతున్నాయని కౌన్సిలర్లు అన్నారు. భక్తుల మనోభావాలను దృష్టిలో ఉంచుకొని ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా, సౌకర్యవంతంగా ఉంచాలని కోరారు.మున్సిపల్ కమిషనర్ ఈ అంశంపై ప్రత్యేక దృష్టి సారించి మున్సిపల్ స్థలాలను గుర్తించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ రోడ్లను ఆక్రమించి షెడ్లు ఏర్పాటు చేసి వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆలయ పరిసరాల్లో ఉన్న మున్సిపల్ స్థలాలను గుర్తించి వాటిని మున్సిపల్ ఖాతాలోకి తీసుకోవాలని సూచించారు.మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పాదరక్షల స్టాండ్లకు టెండర్ నిర్వహిస్తే సుమారు రూ.36 లక్షల నుంచి రూ.70 లక్షల వరకు





ఆదాయం సమకూరే అవకాశం ఉందని కౌన్సిలర్లు తెలిపారు. అధికారులు స్పందించకపోతే మున్సిపల్ కౌన్సిల్‌లో తీర్మానం చేయించి పోరాటం చేస్తామని హెచ్చరించారు. అవసరమైతే ఆర్‌జేడీ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ప్రకటించారు.ఈ సమావేశంలో బీజేపీ కౌన్సిలర్లు కొండ్లెపు ముత్యం, వంగాల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్‌తో పాటు బీజేపీ నాయకులు బోనాల శివ, రేగుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా వేదికపై తెలంగాణ ఒగ్గుకథ ప్రతిభకు ఘన స్వాగతం

**సిలికానాంధ్ర రజతోత్సవాల్లో తెలంగాణ కళారూపాన్ని విశ్వవ్యాప్తం చేసిన ఒగ్గు కథ కళాకారులకు వేములవాడలో తిప్పాపూర్ లో ఘన సన్మానం**

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 19

అమెరికాలో నిర్వహించిన సిలికానాంధ్ర రజతోత్సవ వేడుకల్లో పాల్గొని, తాత మిద్దె రాములు గారి ఆశీస్సులతో బోనం ఎత్తి తెలంగాణ సాంప్రదాయ కళారూపమైన ఒగ్గుకథను అంతర్జాతీయ వేదికపై ప్రదర్శించి విశేష గుర్తింపు పొందిన ఒగ్గు కథ కళాకారులు మిద్దె వినీత్ మరియు మిద్దె పర్శరాములు ఈరోజు వేములవాడ తిప్పాపురం చేరుకున్నారు.స్వగ్రామానికి చేరుకున్న అనంతరం వారు ముందుగా శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తిప్పాపురం గౌడ సంఘం పెద్దలు వారికి ఘన స్వాగతం పలికి సత్కరించారు.గీతాభవన్ నుండి భారీ ర్యాలీ నిర్వహించగా, జానపద ఒగ్గు కథ కళాకారులు,



కళాభిమానులు, మిద్దె రాములు గారి శిష్యులు, కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పూలమాలలు, శాలువాలతో కళాకారులను ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మాట్లాడిన పలువురు పెద్దలు, తెలంగాణ గడ్డ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా చాటిన మిద్దె వినీత్, మిద్దె పర్శరాములు గర్వకారణమని కొనియాడారు. స్థానిక జానపద కళలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు.మిద్దె వినీత్ మాట్లాడుతూ, స్వగ్రామానికి చేరుకున్న వెంటనే ప్రజలు ప్రేమతో, ఆప్యాయతతో స్వాగతం పలకడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. తమకు అమెరికా పర్యటనకు ఆహ్వానం అందించిన కూచిబొట్ల ఆనంద్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో మరింత మంది తెలంగాణ కళాకారులకు దేశ విదేశాల్లో ప్రదర్శనల అవకాశాలు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి సహకరించిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 7వ, 8వ వార్డు కౌన్సిలర్లు ఎల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్, కో-ఆప్షన్ సభ్యుడు విజయ్ పర్శరామ్, ఎస్.ఎస్. గౌడ్, షబీర్, తిరుమల్ గౌడ్, సంపునూరి మల్లేశం గౌడ్, వస్తాద్ కృష్ణ, నాగుల సంపత్, ఎల్ల పోచెట్టి, వారాల దేవయ్య, బొడ్డు రాములు, ఆకునూరి దేవయ్య, లక్ష్మీనారాయణ గౌడ్, బొందిలా మహేష్, తీగల రాజేశం, గాజర్ల మల్లేశం, మ్యాకల కొమురయ్య, నలగొండ శ్రీనివాస్, గజ్జెల రమేష్, మారం ప్రవీణ్, పూదూరి సంజీవ్‌తో పాటు పలువురు కళాకారులు, బంధుమిత్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పల్లిమక్తలో దోమల నివారణకు ఫాగింగ్

కోనరావుపేట మండలం/ ప్రజాదివాస్ ఆగస్టు 19





రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం పరిధిలోని కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో దోమల నివారణకు ఫాగింగ్ కార్యక్రమం చేపట్టారు.గ్రామంలో దోమల వ్యాప్తిని అరికట్టడంతో పాటు ప్రజలకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా గ్రామ సర్పంచ్ జిన్న అనూష అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఫాగింగ్ నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధులు, నివాస ప్రాంతాల్లో ఫాగింగ్ చేపట్టి దోమల నియంత్రణకు చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన పారిశు ద్ధ్య చర్యలను నిరంతరం చేపడతామని తెలిపారు. పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**
**- ఎస్ఐఆర్ పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం**
**- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

రాజన్న సిరిసిల్ల జిల్లా / ప్రజాదివాస్ ఆగస్టు 19

ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ ) ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ ), అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసుల జారీ, తదితర అంశాలపై హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి హాజరయ్యారు. జిల్లాలవారీగా అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కింద అన్ని జిల్లాల్లో అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లకు నోటీసులు డౌన్లోడ్ చేసి ఓటర్లకు అందజేయాలని ఆదేశించారు. నోటీసులో ఓటర్ సమాధానము అందించేందుకు తేదీ, సమయం, స్థలం వివరాలు ఇవ్వాలని సూచించారు. ఒక కుటుంబం ఓట్లు అన్ని అదే పోలింగ్ కేంద్రం పరిధిలో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం ఫారం 6, 7, 8 దరఖాస్తులను పరిష్కరించాలని తెలిపారు. ఏ ఎస్ డీ డీ జాబితా ను మరోసారి తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 రకాల ధ్రువపత్రాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు.జిల్లాల్లో చేపడుతున్న చర్యలపై కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, రాష్ట్ర స్థాయికి పంపాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను సులభంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని సూచించారు.నోటీసుల జారీ, క్లెయిమ్‌లు--అభ్యంతరాల పరిష్కారం వంటి ప్రతి దశను అధికారులు సమన్వయంతో పర్యవేక్షిస్తూ, నిర్ణీత కాలపరిమితిలో ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు.

**నోటీసులు జారీ చేసేందుకు ఏర్పాట్లు..**






ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కింద జిల్లాలో 5,008 నో మ్యాపింగ్ ఓటర్లు, 78,833 అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు. ఆర్డీవోలు తమ పరిధిలోని బీఎల్ఓలకు నోటీసులు జారీ, తదితర అంశాలపై శిక్షణ ఇవ్వాలని ఇప్పటికే తెలియజేశామని వివరించారు. ఒక షెడ్యూల్ సిద్ధం చేసి.. దానికి అనుగుణంగా ముందుకు వెళ్తామని వెల్లడించారు. ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. సమావేశంలో ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, ఆయా మండలాల తహసీల్దార్లు, ఎలక్షన్ సెక్షన్ అధికారి రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ప్రేమలాంటి అంగన్వాడీ: సర్పంచ్ బానోత్ నరేష్ నాయక్

**- భూక్యారెడ్డి తండా అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఘనంగా అక్షరాభ్యాసం**

కొనరావుపేట మండలం (వట్టిమల్ల) భూక్యారెడ్డి తండా / ప్రజాధివాస్ ఆగస్టు 19



తల్లి ప్రేమలాంటి అంగన్వాడీ కేంద్రాలు పిల్లలకు, గర్భిణులకు మరియు బాలింతలకు ఎంతో ఆరోగ్యకరమైన సేవలను అందిస్తున్నాయని, వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని భూక్యా రెడ్డి తండా గ్రామ సర్పంచ్ బానోత్ నరేష్ నాయక్ కోరారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం భూక్యారెడ్డి తండాలోని అంగన్వాడీ కేంద్రంలో టీచర్ లక్కం సంతోష ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొని చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా ఐసీడీఎస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అంగన్వాడీ కేంద్రంలో బాలలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని సర్పంచ్ పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చదువుతో పాటు పిల్లలకు పౌష్టికాహారం, బాలామృతం క్రమం తప్పకుండా అందిస్తున్నట్లు తెలిపారు. అలాగే గర్భిణులు, బాలింతల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఉచితంగా పాలు, గుడ్లు మరియు ఇతర పోషకాహార పదార్థాలను సరఫరా చేస్తోందని చెప్పారు. తల్లి లాంటి ఆత్మీయతతో కూడిన వాతావరణంలో అందుతున్న ఈ సేవల ద్వారా తల్లి, పిల్లలు ఇద్దరూ ఆరోగ్యంగా ఉంటారని ఆయన స్పష్టం చేశారు. ఈ అక్షరాభ్యాస కార్యక్రమంలో వార్డు సభ్యురాలు లకావత్ సరిత, సీఏ రాజేశ్వరితో పాటు పలువురు బాలల తల్లులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వేములవాడలో ఘనంగా వనమహోత్సవం.. కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ పుల్కం రాజు

**- త్వరలోనే ఇంటింటికీ పూల, పండ్ల మొక్కల పంపిణీ**
**- భవిష్యత్తు తరాల కోసమే పర్యావరణ పరిరక్షణ**
**పట్టణాన్ని పచ్చదనంతో తీర్చిదిద్దుతాం**
**- ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి: వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 19



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమాన్ని వేములవాడ పట్టణంలోని 11వ వార్డులో బుధవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా హాజరై వార్డు వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి దాదాపు 500 మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ప్రభుత్వం ఎంతో ఆశయంతో నిర్వహిస్తున్న వనమహోత్సవ కార్యక్రమాన్ని వేములవాడ పట్టణంలో విజయవంతంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. రాబోయే భవిష్యత్తు తరాలకు ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని రక్షించాలని ఆయన పిలుపునిచ్చారు.త్వరలోనే స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నేతృత్వంలో వేములవాడ పట్టణంలోని ప్రతి ఇంటికీ ఒక పూల మొక్క, ఒక పండ్ల మొక్కను ఉచితంగా పంపిణీ చేసేందుకు మున్సిపల్ పాలకవర్గం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని ఆయన వెల్లడించారు. పట్టణాన్ని పచ్చదనంతో నింపి, పర్యావరణ పరిరక్షణలో వేములవాడను ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలందరూ ఈ వనమహోత్సవంలో భాగస్వాములై తమ ఇళ్ల వద్ద, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, స్థానిక వార్డు మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బతుకమ్మ తెప్ప నిర్మాణానికి భూమిపూజ

వేములవాడ / ప్రజాదివాస్ ఆగస్టు 19





వేములవాడ పట్టణంలోని 13వ వార్డు కట్టు కాలువ వద్ద బతుకమ్మ తెప్ప నిర్మాణ పనులకు మున్సిపల్ ఛైర్మన్ పుల్కం రాజు, కౌన్సిలర్ మూడపల్లి నీలమ్మతో కలిసి బుధవారం భూమిపూజ చేశారు. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు, భక్తులకు నిమజ్జన సమయంలో ఇబ్బందులు లేకుండా తెప్ప ఏర్పాటు చేస్తున్నట్లు చైర్మన్ తెలిపారు. పట్టణ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కాం రాజు వైస్ చైర్మన్ నరాల శేఖర్ కౌన్సిలర్స్ సంఘ స్వామి టైలర్ శ్రీను తోట రాజు కొక్కుల రాజుఅన్నారం శ్రీను కాశ శ్రీను కొండా శేఖర్ సిరిగిరి శ్రీకాంత్ కోప్షన్ ఫిర్ మహమ్మద్ మున్సిపల్ కమీషనర్ లోకేష్ ఖవవ అనన్య మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు సాయిని అంజయ్య వేదిరే రాజేశం శంకర్ నరసింహ రెడ్డి శ్రీ నగర్ కాలనీ నాయకులు పెరుక శ్రీను పెరుక రవి కోరేపు నర్సయ్య తదితరులు పాల్గొన్నారు

ప్రజా దివాస్ తెలుగు దినపత్రిక



# రాజన్న సిరిసిల్ల జిల్లాలో బాల్యవివాహ రహిత గ్రామంగా అంకుసాపూర్ ఎంపిక....

- ఇట్టి కార్యక్రమానికి ఎస్సీపీ సీఆర్ మెంబర్ చందన గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు..
- జిల్లాలో తొలి చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ గ్రామంగా అంకుసాపూర్‌కు గుర్తింపు దక్కింది.



తంగళ్లపల్లి మండలం / ప్రజాదివాస్ ఆగస్టు 19

తంగళ్లపల్లి మండలం అంకుసాపూర్‌లో ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డికి ప్రశంసా పత్రం డిక్లరేషన్ అందివ్వడం జరిగింది.గ్రామ పంచాయతీ పాలకవర్గానికి చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ సర్టిఫికెట్ అందజేసే ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మద్రిపల్లి చందన హాజరై జిల్లాలో మొట్టమొదటి గుర్తింపు దక్కించుకున్న గ్రామంగా ఇది ఆదర్శంగా నిలిచిందని చెప్పారు ఈ సందర్భంగా పాలకవర్గాన్ని సన్మానించారు అలాగే జిల్లాలోని 260 గ్రామపంచాయతీలను మిగతా మున్సిపాలిటీలను చైల్డ్ ఫ్రెండ్లీ విలేజ్ / చైల్డ్ ఫ్రెండ్లీ మున్సిపాలిటి తీర్చిదిద్దాలని జిల్లా సంక్షేమ అధికారికి బాలల హక్కుల మిషన్ వాత్సల్య విభాగానికి జిల్లా యంత్రాంగానికి సూచించారు. ఈ సందర్భంగా అంకుసాపూర్‌లో బాల్యవివాహాలు జరగలేదని గ్రామపంచాయతీ కార్యదర్శి ధ్రువీకరణ పత్రము అందజేశారు దానిని మెడికల్ డిపార్ట్మెంట్తో క్రాస్ వెరిఫికేషన్ చేయడం జరిగింది.18 ఏళ్లలోపు బాలికల్లో జీరో ప్రెగ్నెన్సీ రేటు నమోదు అయినది. గ్రామంలో జీరో డ్రాప్‌అవుట్స్‌గా నమోదు అయినది.ఈ సందర్భంగా బాలల హక్కులు సమాజంలో జరుగుతున్న వివిధ రకాలైన మోసాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించడం జరిగింది.రాజన్న సిరిసిల్ల జిల్లాను చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ జిల్లాగా తీర్చిదిద్దే దిశగా గౌరవ జిల్లా కలెక్టర్ గారు చేపడుతున్న చర్యలను చైర్పర్సన్ చందన గారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఈ లక్ష్మీరాజ్యం జిల్లా పంచాయతీ అధికారి జయశీల, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్పర్సన్ అంజయ్య, రెవెన్యూ డివిజనల్ అధికారి డి శ్రీధర్ బాబు డిఎస్పి నాగేంద్ర చారి ఎంపీడీవో తాసిల్దార్ ఎంఈఓ ఇతర అధికారులు పాల్గొన్నారు...

# తాడ్వాయిలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు..

-ప్రభుత్వం ఫోటోగ్రాఫర్ల సమస్యలను పరిష్కరించాలి

-మండల అధ్యక్షుడు కృష్ణ చైతన్య గౌడ్

ప్రజాదివాస్

కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలో బుధవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని మండల ఫోటోగ్రాఫర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్యురే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఫోటోగ్రఫీ జెండాను ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. ఫోటోగ్రాఫర్లు ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కృష్ణ చైతన్య గౌడ్ మాట్లాడుతూ.. “ఒక ఫోటో వెయ్యి పదాలను పలికిస్తుంది. గడిచిపోయిన కాలాన్ని సజీవంగా ఉంచేది ఫోటో మాత్రమే. కాలం ముందుకు సాగిపోతుంది కానీ ఆ కాలాన్ని శాశ్వతంగా ఆపి ఉంచే ఏకైక శక్తి ఫోటోగ్రఫీకి ఉంది. ఫోటో మాట్లాడదు.. కానీ చరిత్రను చెబుతుంది” అని అన్నారు.కంటితో చూసేది దృశ్యమైతే, కెమెరాతో బంధించేది అనుభూతి, మనసులో నిలిచేది జ్ఞాపకమని ఆయన పేర్కొన్నారు. ఫోటోగ్రఫీ అంటే కేవలం కెమెరాతో క్లిక్ చేయడం కాదని, చూసే దృక్కోణం, అనుభవించే భావోద్వేగం, జ్ఞాపకాలను పదిలపరిచే కళ అని అన్నారు. మనుషులు మారవచ్చు, జ్ఞాపకాలు మసకబారవచ్చు.. కానీ ఒక్క ఫోటో ఆ క్షణాన్ని ఎప్పటికీ సజీవంగా ఉంచుతుందని తెలిపారు. ఫోటోగ్రాఫర్ల సమస్యలను పరిష్కరించాలి రాష్ట్రవ్యాప్తంగా ఫోటోగ్రాఫర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కృష్ణ చైతన్య గౌడ్ కోరారు. అందమైన ఫోటోలు తీసి ఇతరుల జ్ఞాపకాలను సజీవంగా ఉంచే ఫోటోగ్రాఫర్లు తమ జీవితాల్లో మాత్రం ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఫోటోగ్రాఫర్లకు సరైన గుర్తింపు లేకపోవడం ఆవేదనకరమన్నారు.వివిధ కార్యక్రమాలకు హడావుడిగా వెళ్లే క్రమంలో పలువురు ఫోటోగ్రాఫర్లు రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ఫోటోగ్రాఫర్లకు ప్రభుత్వం జీవిత బీమా, ఆరోగ్య బీమా సౌకర్యాలను ఉచితంగా కల్పించాలని కోరారు. ఫోటోగ్రాఫర్లను వృత్తి నైపుణ్యం కలిగిన కళాకారులుగా గుర్తించి ప్రత్యేక గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.రాత్రి వేళల్లో కార్యక్రమాలకు వెళ్లి తిరిగి వచ్చే సమయంలో పోలీసులు తనిఖీలు నిర్వహించినప్పుడు గుర్తింపు కార్డులు ఉంటే ఫోటోగ్రాఫర్లకు ఇబ్బందులు తగ్గుతాయని



అన్నారు. సరైన జీవనాధారం లేకుండా జీవిస్తున్న ఫోటోగ్రాఫర్లకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.ఈ సందర్భంగా “ఫోటోగ్రాఫర్ల ఐక్యత వర్ధిల్లాలి.. ప్రభుత్వం ఫోటోగ్రాఫర్ల సమస్యలను పరిష్కరించాలి” అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు సిద్ధిరాములు, మండల అధ్యక్షుడు కృష్ణ చైతన్య గౌడ్, కోశాధికారి ప్రభాకర్, సెక్రటరీ నితిన్, సీనియర్ ఫోటోగ్రాఫర్ సంజీవులు, ఫోటోగ్రాఫర్లు సాయి, శ్రీకాంత్, నవీన్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బీర్కూర్‌లో రెండు ఇళ్ల చోరీ కేసు ఛేదన. నిందితుడి అరెస్ట్..

ప్రజాదివాస్

కామారెడ్డి జిల్లా బీర్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏడాది క్రితం జరిగిన రెండు ఇళ్ల చోరీ కేసును పోలీసులు సాంకేతిక ఆధారాలతో ఛేదించారు. కేసులో కర్ణాటకకు చెందిన సకత్ గోపిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా పోలీస్ కార్యాలయం వెల్లడించింది. రూ.22 వేల విలువైన వస్తువుల చోరీ 2025 ఆగస్టు 1న సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో బీర్కూర్‌లోని ఓ ఇంటి తాళం పగులగొట్టి, బీరువా తాళాలను సైతం ధ్వంసం చేసి బంగారం, వెండి ఆభరణాలను గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. అదే రాత్రి ఎదురుగా ఉన్న మరో ఇంటి తాళం పగులగొట్టి బీరువాలోని రూ.2,000 నగదును అపహరించారు. రెండు ఇళ్లలో కలిపి సుమారు రూ.22 వేల విలువైన వస్తువులు చోరీ అయినట్లు ఫిర్యాదులు అందాయి.దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు బాన్సువాడ డీఎస్పీ,



బాన్సువాడ రూరల్ సీఐ పర్యవేక్షణలో బీర్కూర్ ఎస్సై ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టారు. ఫింగర్‌ప్రింట్ టెక్నాలజీ, సీసీ కెమెరాల ఆధారంగా నిందితుడి కోసం గాలింపు కొనసాగించారు.బరంగేడిగి వద్ద పట్టివేత ఈ క్రమంలో కర్ణాటకకు చెందిన సకత్ గోపిని పోలీసులు అనుమానితుడిగా గుర్తించారు. బుధవారం (ఆగస్టు 19) మహారాష్ట్ర నుంచి బోధన్ వైపు వెళ్తున్న సమయంలో బరంగేడిగి గ్రామం వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తుండగా పెట్రోలింగ్ పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు.పోలీసుల విచారణలో సుమారు ఏడాది క్రితం బీర్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దొంగతనానికి పాల్పడినట్లు నిందితుడు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. అతడి వద్ద నుంచి ఒక ఇనుప రాడ్‌ను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.గతంలోనూ దొంగతనం కేసు నిందితుడు సకత్ గోపిపై గతంలో కూడా దొంగతనం కేసు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. 2022లో బిచ్కుంద పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన దొంగతనం కేసులో అతడు రిమాండ్‌కు వెళ్లినట్లు వెల్లడించారు.కేసులో మిగిలిన దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. నేరాల నియంత్రణలో భాగంగా సాంకేతిక పరిజ్ఞానం, ఫింగర్‌ప్రింట్, సీసీ కెమెరాలను విస్తృతంగా వినియోగిస్తూ చోరీ కేసులను ఛేదించడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు.

# సిరిసిల్ల జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు



రాజన్న సిరిసిల్ల జిల్లా / ప్రజాదివాస్ ఆగస్టు 19

సిరిసిల్ల జిల్లాలో ఇటీవల ఎన్నికైన నూతన పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు బుధవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ మహేష్ బి. గితేని మర్యాదపూర్వకంగా కలుసుకుని మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్నికల నోడల్ అధికారి స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ వెంకటేశ్వర్లు జిల్లా పోలీస్ అధికారుల సంఘం నూతన కార్యవర్గ సభ్యులను జిల్లా ఎస్పీకి పరిచయం చేశారు. అధ్యక్షుడిగా గోపాల్ , ఉపాధ్యక్షులుగా ఇన్స్పెక్టర్ రవి ,ఎస్.ఐ వెంకట్రాజం, సెక్రటరీగా ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ గా శ్రీనాథ్ రాజ్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రకాష్ , ట్రెసరర్ గా వేణు, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబెర్స్ గా గోపాల్, శ్రీనివాస్ సుధాకర్, పద్మ,మహేష్ ,తిరుపతి, కో అప్షన్ సబ్యులుగా రిజర్వ్ ఇన్స్పెక్టర్ మధుకర్, మహిళ కానిస్టేబుల్ ప్రియాంక ఉన్నారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ..నూతనంగా ఎన్నికైన రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులకు ముందుగా అభినందనలు తెలిపారు. పోలీస్ సిబ్బంది సమస్యలపై తక్షణమే స్పందించి, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పోలీస్ అధికారుల సంఘం సిబ్బందికి అండగా నిలుస్తూ, స్ఫూర్తిదాయకంగా పనిచేయాలని ఎస్పీ ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో డిఎస్పీ వెంకటేశ్వర్లు,నూతన పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

# 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు జోగిపేట లో ఘనంగా

ప్రజాదివాస్

అందోల్ నియోజకవర్గం జోగిపేట పట్టణంలో 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని అందోల్ మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు, సన్మాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.మొదట కెమెరా సృష్టికర్త లూయిస్ డ్యాగ్యురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం జెండాను ఆవిష్కరించారు. సీనియర్ ఫోటోగ్రాఫర్ శంకర్‌కు ఆర్థిక సహాయం ఫోటోగ్రాఫర్ల కుటుంబ సభ్యుల్లో ఒకరిగా భావించే సీనియర్ ఫోటోగ్రాఫర్ శంకర్ ఆరోగ్యం, ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న సంఘ సభ్యులు తమ వంతు సహాయం అందించారు. అనంతరం శంకర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు.జై ఫోటోగ్రఫీ నినాదాలతో బైక్ ర్యాలీ అనంతరం ఫోటోగ్రాఫర్ మిత్రులు బైక్‌లపై “జై ఫోటోగ్రఫీ” నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ జ్యోతి ఫోటో స్టూడియో నుంచి ప్రారంభమై బసవేశ్వర చౌక్, మధ్యరంగం మీదుగా అంబేద్కర్ స్టాచ్యూ వద్దకు చేరుకుంది. అక్కడ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.పోలీస్, రెవెన్యూ అధికారులకు సన్మానం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జోగిపేట సబ్ ఇన్స్పెక్టర్ గిరి శ్రీకాంత్ను కలిసి శాలువాతో సన్మానించి, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.అలాగే ఎమ్మార్వో సాగర్ మధుకర్ రెడ్డిని సన్మానించి ఫోటోగ్రాఫర్లకు సంబంధించిన సంఘ స్థలం విషయంపై చర్చించారు.స్టూడియో లైసెన్సుల సమస్య పరిష్కారానికి హామీ అందోల్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) ను కలిసి సన్మానించి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఫోటో స్టూడియోల లైసెన్స్ రెన్యువల్, లైసెన్స్ లేని స్టూడియోలకు లైసెన్సులు ఇప్పించే అంశాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై వైస్ చైర్మన్ వెంటనే స్పందిస్తూ మున్సిపల్ కమిషనర్‌తో మాట్లాడి లైసెన్స్ ఉన్నవారి రెన్యువల్‌తో పాటు లైసెన్స్ లేని వారికి లైసెన్సులు ఇప్పించే సమస్యను త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ



కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్ కృష్ణ, నర్సింలు, పట్టణ అధ్యక్షులు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు రాఘవేందర్, ఎజాజ్ ఉద్దీన్, జనరల్ సెక్రటరీ సంతోష్, ట్రెజరర్ శ్రీకాంత్, సలహాదారులు కాశీనాథ్, సంగమేశ్వర్, మోషే, రజాక్ తదితర ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# చౌటకూర్ మండలం శివంపేట్ లో 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు





ప్రజాదివాస్
అందోల్ నియోజకవర్గం చౌటకూరు మండల్ లో 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు శివంపేట్ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంఘం జెండాను ఆవిష్కరించారు.అనంతరం కెమెరా సృష్టికర్త, ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. నూతన అధ్యక్షులుగా ఎం. రమేష్, ఉపాధ్యక్షులుగా పి. విట్టల్, జనరల్ సెక్రటరీగా అనిల్ కుమార్, క్యాషియర్గా నవీన్ గౌడ్, ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కోదూరి రాములు,శ్రీను, ప్రభాకర్ గ్రామ మాజీ సర్పంచ్ తో పాటు గ్రామ పెద్దలు, ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులకు శు భాకాంక్షలు తెలిపారు.

# మొరం టిప్పర్ల రవాణాతో ధ్వంసమైన సీసీ రోడ్డు..

-రోడ్డును పట్టించుకోవడం లేదంటూ స్థానికుల ఆగ్రహం



ప్రజాదివాస్
కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపాలిటీ పరిధిలోని దాస హనుమాన్ మందిరానికి వెళ్లే ప్రధాన సీసీ రోడ్డు మొరం టిప్పర్ల రాకపోకలతో పూర్తిగా ధ్వంసమై గుంతలమయంగా మారింది. పోలీస్ స్టేషన్ పక్కనుంచి మందిరానికి వెళ్లే ఈ రహదారిపై ప్రతిరోజూ భారీ మొరం టిప్పర్లు రాకపోకలు సాగిస్తుండటంతో రోడ్డు తీవ్రంగా దెబ్బతిన్నదని స్థానికులు ఆరోపిస్తున్నారు.
భారీ టిప్పర్లతో రోడ్డు ధ్వంసం మందిరానికి వెళ్లేందుకు ప్రధాన మార్గంగా ఉన్న సీసీ రోడ్డుపై పెద్ద సంఖ్యలో మొరం టిప్పర్లు తిరుగుతున్నాయని స్థానికులు తెలిపారు. భారీ వాహనాల రాకపోకల కారణంగా రోడ్డు పలు చోట్ల పగిలిపోయి, పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయని పేర్కొన్నారు. దీంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు రోడ్డు పరిస్థితి రోజురోజుకూ అధ్వానంగా మారుతున్నప్పటికీ సంబంధిత కౌన్సిలర్, చైర్మన్, అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మొరం తరలింపుతో రోడ్డు దెబ్బతింటున్నప్పటికీ మొరం వ్యాపారం నిర్వహిస్తున్న వారు కూడా ధ్వంసమైన రోడ్డుకు మరమ్మతులు చేయడం లేదని వారు ఆరోపించారు.
వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ తమ రాకపోకలకు ప్రధానమైన ఈ రోడ్డును వెంటనే పరిశీలించి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు ప్రజాప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సంబంధిత శాఖ అధికారులను కోరారు. భారీ వాహనాల రాకపోకలపై కూడా నియంత్రణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.రోడ్డుకు తక్షణమే మరమ్మతులు చేపట్టి ప్రజలకు రాకపోకల ఇబ్బందులు లేకుండా చూడాలని, లేనిపక్షంలో ఆందోళన చేపడతామని స్థానికులు హెచ్చరించారు.

# రోబోటిక్ మోకాలి మార్పిడి సర్జరీతో నెల రోజుల్లోనే సాధారణ జీవితం..

ప్రజాదివాస్
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని యశోద హాస్పిటల్ సెంటర్లో డాక్టర్ విక్రమ్ గౌడ్ బైరే విలేకరుల సమావేశంలో బుధవారం మాట్లాడుతూ. మోకాళ్ల నొప్పితో సంవత్సరాలుగా ఇబ్బంది పడుతున్న వద్దూర్‌కు చెందిన పెంటాగౌడ్‌కు సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్స విజయవంతంగా నిర్వహించారు. శస్త్రచికిత్స జరిగి నెల రోజులు పూర్తికాగా, ప్రస్తుతం ఎలాంటి సహాయం లేకుండా నడవడంతో పాటు తన రోజువారీ పనులను తానే చేసుకుంటున్నట్లు పెంటాగౌడ్ తెలిపారు. పెంటాగౌడ్ మాట్లాడుతూ. గత 5,6. సంవత్సరాలుగా మోకాళ్ల సమస్యతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నానని చెప్పారు. మోకాళ్లలో ఎముకలు అరిగిపోయి నడవడం కూడా కష్టంగా మారిందన్నారు. సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో డాక్టర్ విక్రమ్ గౌడ్ బైరే ఆధ్వర్యంలో రోబోటిక్ సర్జరీ చేయించుకున్నానని, ప్రస్తుతం నడవడంతో పాటు బయటకు కూడా తిరుగుతున్నానని తెలిపారు.రోబోటిక్ సర్జరీతో వేగంగా కోలుకునే అవకాశం యశోద సికింద్రాబాద్ ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్, రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ నిపుణుడు డాక్టర్ విక్రమ్ గౌడ్ బైరే మాట్లాడుతూ.. పెంటాగౌడ్ తనను సంప్రదించినప్పుడు మోకాలి సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఎక్స్‌రే పరిశీలించగా మోకాలు పూర్తిగా అరిగిపోయి, వంకరగా మారినట్లు గుర్తించామని తెలిపారు.రోబోటిక్ విధానంలో చిన్న ఇన్సిషన్‌తో, కండరాలకు తక్కువ నష్టం కలిగేలా మోకాలి మార్పిడి శస్త్రచికిత్స చేయవచ్చని వివరించారు. ఈ విధానంలో శస్త్రచికిత్స చేసిన రోజే సాయంత్రం నుంచి రోగిని నడిపించే అవకాశం ఉంటుందని తెలిపారు. సాధారణంగా రెండు రోజుల పాటు నడకకు సంబంధించిన శిక్షణ ఇచ్చిన అనంతరం ఇంటికి పంపిస్తామని, సుమారు రెండు వారాల్లో మెట్లు ఎక్కడం, దిగడం వంటి పనులను సైతం స్వయంగా చేసుకునే స్థాయికి చేరుకోవచ్చని చెప్పారు.రోబోటిక్ సర్జరీలో చిన్న ఇన్సిషన్, తక్కువ రక్తస్రావం, ఇంప్లాంట్‌ను అమరికలో ఎక్కువ ఖచ్చితత్వం, ఇంప్లాంట్‌ను సరైన స్థానంలో అమర్చే అవకాశం వంటి ప్రయోజనాలు ఉన్నాయని డాక్టర్ విక్రమ్ తెలిపారు. దీనివల్ల రోగికి సహజమైన జాయింట్ ఫీలింగ్ కలుగుతుందని పేర్కొన్నారు.కాంప్లెక్స్ ఫ్రాక్చర్లకు ఆధునిక చికిత్స జాయింట్ రీప్లేస్‌మెంట్‌తో పాటు క్లిష్టమైన ఫ్రాక్చర్లకు కూడా ఆధునిక చికిత్స అందిస్తున్నామని డాక్టర్ విక్రమ్ గౌడ్ బైరే తెలిపారు. ఇటీవల 22 ఏళ్ల యువకుడు బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా, కాలికి రక్త సరఫరా నిలిచిపోయిన పరిస్థితిలో ఆసుపత్రికి వచ్చాడని చెప్పారు. వాస్కులర్ సర్జన్, ప్లాస్టిక్ సర్జన్ సహకారంతో రక్తనాళాల మరమ్మతు, చర్మం, ఎముకకు చికిత్స అందించామని తెలిపారు. ప్రస్తుతం ఆ యువకుడు కాలు తొలగించాల్సిన అవసరం లేకుండాకోలుకుంటున్నాడని వివరించారు. యువతలోనూ మోకాళ్ల నొప్పులు ప్రస్తుతం చిన్న వయసు వారిలో కూడా మోకాళ్ల నొప్పులు పెరుగుతున్నాయని డాక్టర్ విక్రమ్ తెలిపారు. ముఖ్యంగా విటమిన్-డి లోపం, శారీరక వ్యాయామం లేకపోవడం ఇందుకు ప్రధాన కారణాల్లో ఒకటన్నారు. ప్రతిరోజూ వచ్చే రోగుల్లో పిల్లలు, యువత, ఐటీ ఉద్యోగులు కూడా అధిక సంఖ్యలో ఉంటున్నారని చెప్పారు.ఎండలో తగినంత సమయం గడపకపోవడం వల్ల విటమిన్-డి లోపం ఏర్పడుతుందని, దాంతో కాండ్రోమలేసియా పటేల్లా సమస్య వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ పరిస్థితిలో మోకాలి చిప్ప వెనుక భాగం బలహీనపడటం వల్ల కూర్చుని లేచేటప్పుడు, మెట్లు ఎక్కేటప్పుడు నొప్పి వస్తుందని తెలిపారు. విటమిన్-డి లోపాన్ని సరిచేసుకోవడంతో పాటు తగిన వ్యాయామం చేస్తే చాలా వరకు సమస్య తగ్గుతుందని చెప్పారు.మోకాలి అరుగుదలలో దశలవారీ చికిత్స మోకాలి అరుగుదలకు నాలుగు దశలు ఉంటాయని డాక్టర్ విక్రమ్ వివరించారు. నాలుగో దశలో మోకాలి గుజ్జు పూర్తిగా అరిగిపోయినప్పుడు మోకాలి మార్పిడి శస్త్రచికిత్స అవసరం కావచ్చన్నారు. అయితే రెండో, మూడో దశల్లో జెల్ ఇంజెక్షన్ల ద్వారా కొంతకాలం నొప్పిని నియంత్రించవచ్చని తెలిపారు.రోబోటిక్ సర్జరీకి రూ.4 లక్షలకు పైగా ఖర్చు రోబోటిక్ సర్జరీలో అత్యాధునిక



పరికరాలు, ఇంప్లాంట్లు ఉపయోగించడం వల్ల ఖర్చు కొంత ఎక్కువగా ఉంటుందని డాక్టర్ విక్రమ్ తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న రోగులకు ఆసుపత్రి యాజమాన్యంతో మాట్లాడి భారం తగ్గించే ప్రయత్నం చేస్తామని చెప్పారు. అయితే ఈ రోబోటిక్ సర్జరీ ఆరోగ్యశ్రీ పరిధిలోకి రాదని తెలిపారు. రూమ్ కేటగిరీని బట్టి ప్యాకేజీలు మారుతాయని, సింగిల్ రూమ్‌లో సుమారు రూ.4 లక్షల నుంచి రూ.4.2 లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. ఇందులో సర్జన్ ఫీజు, ఆపరేషన్ థియేటర్, ఇంప్లాంట్ తదితర ఖర్చులు ఉంటాయని చెప్పారు. జనరల్ వార్డులో ఈ మొత్తంతో పోలిస్తే సుమారు రూ.60 వేల నుంచి రూ.70 వేల వరకు తక్కువగా ఉండవచ్చన్నారు. సాధారణంగా రోగి ఒకటి లేదా రెండు రోజులు మాత్రమే ఆసుపత్రిలో ఉండాల్సి వస్తుందని వివరించారు.5 వేలకుపైగా రోబోటిక్ సర్జరీలు ఇప్పటివరకు తాను 5,000కుపైగా రోబోటిక్ సర్జరీలు, దాదాపు 10,000కుపైగా నాన్-రోబోటిక్ సర్జరీలు నిర్వహించినట్లు డాక్టర్ విక్రమ్ గౌడ్ బైరే తెలిపారు. తాను ప్రతి నెల 3వ బుధవారం కామారెడ్డి బ్రాంచ్?కు వస్తానని, ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అందుబాటులో ఉంటానని తెలిపారు.అధునాతన రోబోటిక్ విధానంతో మోకాలి మార్పిడి శస్త్రచికిత్స అనంతరం రోగులు వేగంగా సాధారణ జీవనశైలికి చేరుకునే అవకాశం ఉంటుందని చెప్పారు. నడవలేకపోవడం, మెట్లు ఎక్కలేకపోవడం, రోజువారీ పనులు చేసుకోలేకపోవడం వంటి సమస్యలతో జీవనశైలి దెబ్బతిన్న వారికి తగిన చికిత్స ద్వారా మళ్లీ సాధారణ స్థితికి చేరుకుని నొప్పి లేని జీవితం గడపవచ్చని డాక్టర్ విక్రమ్ పేర్కొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి..

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



ప్రజాదివాస్
ఎస్ఐఆర్ (ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ) ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు.బుధవారం హైదరాబాద్ నుంచి సంబంధిత ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఐఆర్ ప్రక్రియపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కామారెడ్డి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎన్నికల విభాగ అదనపు కలెక్టర్ విక్టర్, అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఐఆర్‌లో భాగంగా ఓటర్ల మ్యాపింగ్, మ్యాపింగ్ కాని ఓటర్లు, ఓటర్ల వివరాల్లో ఉన్న వ్యత్యాసాలను గుర్తించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియ పూర్తయిన అనంతరం మ్యాపింగ్ కాని ఓటర్లు, వివరాల్లో వ్యత్యాసాలు ఉన్న ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని తెలిపారు.నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్ణీత తేదీ, సమయంలో హాజరై తమ గుర్తింపును నిర్ధారించే సంబంధిత ధ్రువపత్రాలను సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 రకాల ధ్రువపత్రాలను పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు.ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించాలని, అక్టోబర్ 15 వరకు నోటీసులు జారీ చేసి నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాల్లో చేపడుతున్న చర్యలకు సంబంధించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించి రాష్ట్ర స్థాయికి పంపాలని సూచించారు.ఎస్ఐఆర్ ప్రక్రియను సులభంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సంబంధిత సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని కలెక్టర్లను ఆదేశించారు. అదే సమయంలో ఓటర్లకు ఎస్ఐఆర్‌పై విస్తృత అవగాహన కల్పించి, అవసరమైన ధ్రువపత్రాలతో నిర్ణీత సమయంలో హాజరయ్యేలా చూడాలని సూచించారు.నోటీసుల జారీ, క్లెయిమ్‌లు--అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారం వంటి ప్రతి దశను అధికారులు సమన్వయంతో పర్యవేక్షిస్తూ నిర్ణీత కాలపరిమితిలో ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.పారదర్శకంగా పూర్తి చేయాలి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలు, మున్సిపల్ పరిధిలో ధ్రువపత్రాల స్వీకరణకు తేదీ, సమయాలను ముందుగానే ఖరారు చేయాలని సూచించారు. ఆయా కేంద్రాల్లో హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేసి ఓటర్లకు అవసరమైన సహాయాన్ని అందించాలని ఆదేశించారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రక్రియను సులభతరం చేయాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఎన్నికల విభాగ సూపరింటెండెంట్, సిబ్బంది, ఆర్డీవోలు, తహసీల్దార్లు తదితర అధికారులు పాల్గొన్నారు.




## ఓటీటీలో 'మిస్టర్ మిడిల్ క్లాస్'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే?

శ్రీకాంత్, లయ జంటగా నటించిన చిత్రం 'మిస్టర్ మిడిల్‌క్లాస్'. జి.నాగేశ్వర్‌రెడ్డి దర్శకత్వం వహించారు. రాజేంద్రప్రసాద్ ప్రధాన పాత్ర పోషించారు. జులై 17న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. ఆగస్టు 19 నుంచి ఆహా వేదికగా స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఆహా పోస్టర్‌ను పంచుకుంది.

ఇంతకీ కథేంటంటే..

వెంకటరమణ (శ్రీకాంత్) మధ్యతరగతి మనిషి. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటాడు. భార్య పద్మావతి (లయ) తండ్రి ఏడుకొండలు, చెల్లి, బావ, పిల్లలతో ఒక అద్దె ఇంట్లో ఉంటాడు. ఒకప్పుడు టిఫిన్ సెంటర్ పెట్టి బాగా సంపాదించిన వెంకట రమణ.. అత్యాశకు పోయి, వడ్డీలకి డబ్బు తెచ్చి పెద్ద రెస్టారెంట్ పెడతాడు. దాంట్లో నష్టాలొచ్చి, చివరికి ఆ రెస్టారెంట్ అమ్మేసి, దాంట్లోనే పనిచేస్తుంటాడు. ఆదాయం చాలక కష్టాలు పెరిగిపోవడంతో తనని చంపేయాలని దేవుడిని వేడుకుంటాడు. అప్పుడు వేంకటశ్వరస్వామి (రాజేంద్రప్రసాద్) ప్రత్యక్షమై మహిమ గల పుస్తకం ఇస్తాడు. మరి ఆ పుస్తకం వెంకట రమణ జీవితాన్ని ఎలాంటి మలుపు తిప్పింది?దానివల్ల కొత్తగా వచ్చిన కష్టాలేంటి? అన్నది చిత్ర కథ.



## బుల్లెట్ల మోతే కాదు.. మనసుని దోచే కథతో!

వైవిధ్యమైన పాత్రల్లో భాషలతో సంబంధం లేకుండా నటిస్తూ సినీప్రియుల్ని ఆకట్టుకుంటుంది కథానాయిక జెనీలియా. ఇటీవలే 'రాజా శివాజీ'తో ప్రేక్షకుల్ని పలకరించిన ఆమె మరో చిత్రంతో థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధమవుతోంది. ఆమె.. బాలీవుడ్ హీరో ఇమ్రాన్ హష్మీ జంటగా నటిస్తున్న చిత్రం 'గన్‌మాస్టర్ జీ9'. అపర్శక్తి ఖురానా కీలకపాత్రలో నటిస్తున్నారు. ఆదిత్య దత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని దీపక్ ముకుత్, హునార్ ముకుత్, సంగీత అహిర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని వీడియోతో సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకుంది జెనీలియా. "ఈసారి బుల్లెట్ల మోత మాత్రమే కాదు.. మీ హృదయాన్ని గెలుచుకునేందుకు యాక్షన్, రొమాన్స్, సంగీతంతో రాబోతున్నామ'నే వ్యాఖ్యల్ని జోడించింది. నవంబరు 27న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్రబృందం బలమైన సంగీత నేపథ్యంతో రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమాని తీర్చిదిద్దుతున్నట్లు తెలిపింది.



## ఆ పిలుపు కోసం పరితపిస్తున్నా

రోజూ కొత్త విషయాలు నేర్చుకుంటూ.. ఇకపై ఎదురయ్యే దేన్నైనా స్వీకరించడానికి సిద్ధమవుతున్నానని అంటోంది అందాల తార సమంత. ఇటీవలే 'మా ఇంటి బంగారం'గా ప్రేక్షకుల్ని పలకరించిందీమె. ఇందులో స్వర్ణ పాత్రలో కనువిందు చేసి విజయాన్ని అందుకున్న ఈమె.. తల్లి కాబోతున్నట్లు ప్రకటించి అభిమానులకు మరో తీపి కబురు వినిపించింది. ఈ నేపథ్యంలోనే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సమంత.. తల్లి కావడం, పాత్రల ఎంపిక గురించి కొన్ని ఆసక్తికర విషయాల్ని పంచుకుంది.

"ఇది నాకు కచ్చితంగా సరికొత్త, ఎంతో ఉత్సాహభరితమైన అనుభూతి. కానీ ఈ క్షణం కోసం చాలా కాలంగా ఎదురుచూస్తున్నాను. నాకు ఎప్పుడూ తల్లి కావాలని ఉండేది. 'అమ్మ' అనే పిలుపు కోసం ఎంతో పరితపించా. అందుకే ఈ ప్రయాణంలో నా సర్వస్వం ధారపోయడానికి సిద్ధంగా ఉన్నా. జీవితంలో ఏ విషయాన్నైనా నేను ఎప్పుడూ ఎంతో ఆసక్తి, అంకితభావంతో చేస్తూ వచ్చాను. కానీ ఇప్పుడు నాలో ఒక విభిన్నమైన శక్తి, లక్ష్యం ఉన్నట్లు అనిపిస్తోంది. ఈ ప్రయాణంలో ప్రతి క్షణాన్ని ఆస్వాదిస్తున్నాను.".

### ఈ రెండూ విడదీయలేనివి

"పాత్రలో లీనమై నటించడమా? లేకపోతే.. ఒక సినిమా ప్రేక్షకులను చేరిన తర్వాత కలిగే అనుభూతా? ఈ రెండింటిలో ఏ ప్రకియకు ఎక్కువ ప్రాధాన్యమిస్తారని నన్ను అడిగితే.. నా దృష్టిలో ఈ రెండూ విడదీయలేనివి. నిజమైన ఆనందం ఆ ప్రక్రియలోనే ఉంది. అందులో సందేహమే లేదు. ఒక పాత్రను ఆవిష్కరించడం, భావోద్వేగాలను అర్థం చేసుకోవడం, ఆపై నెమ్మదిగా ఆ పాత్రలో లీనమవ్వడం.. ఇవన్నీ నా చేతిలో ఉండే పనులు. వీటిని నేను నిజంగా ప్రేమిస్తాను. కానీ చివరికి సినిమా అనేది అందరితో పంచుకోవాల్సిందే కదా? ప్రేక్షకుల దాకా చేరేంతవరకూ ఏ ప్రదర్శన అయినా అసంపూర్ణమే. కాబట్టి ప్రేక్షకులు ఏదైనా పాత్రతో మమేకమైనప్పుడు, కథలో తమను తాము చూసుకున్నప్పుడు, సినిమా చూశాక ఇంతకుముందెప్పుడూ లేని అనుభూతిని పొందినప్పుడే ఆ ప్రయాణం నిజంగా పరిపూర్ణమైనట్లు అనిపిస్తుంది. ప్రేక్షకుల్ని అలరించే వారిగా మా బాధ్యత కూడా అదేనని నా అభిప్రాయం".

### అవార్డుల కంటే విలువైనది

"ఒక వేళ భవిష్యత్తులో అంటే ఓ 20ఏళ్ల తర్వాత ఎవరైనా నా సినిమాల్లో ఏదో ఒకదాన్ని చూసి ఎంజాయ్ చేస్తే అది నాకు గొప్ప అవార్డుల కంటే కూడా ఎంతో విలువైనది. రిస్క్ తీసుకోవడానికి వెనుకాడని నటిగా, మంచి కథలను నమ్మిన వ్యక్తిగా, అలాగే కేవలం కంఫర్ట్ జోన్‌కే పరిమితం కాకుండా వైవిధ్యమైన పాత్రలు ప్రయత్నించిన వ్యక్తిగా ప్రజలు నన్ను గుర్తుంచుకోవాలని కోరుకుంటున్నా. సినిమా రంగాన్ని అందరికీ అందుబాటులో ఉండేలా మార్చడంలోనూ, తదుపరి తరానికి మార్గం సుగమం చేయడంలోనూ నేను కనీసం చిన్నపాటి సహకారం అందించినా సరే.. ఆ కృషికి దక్కిన గుర్తింపు పట్ల నేను ఎంతో సంతోషిస్తాను".



## 'సిగ్మా'.. కొత్త విడుదల తేదీ ఖరారు..

కోలీవుడ్ అగ్రకథానాయకుడు, తమిళనాడు సీఎం విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమవుతున్న సినిమా 'సిగ్మా'. సందీప్ కిషన్ హీరోగా రూపొందిన ఈ మూవీ విడుదల తేదీ ఖరారైంది. గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2న దీన్ని విడుదల చేయనున్నట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది మొదట ఈ సినిమాను జులై 31న విడుదల చేయాలని భావించారు. అయితే, ఈ తేదీకి వారం ముందు విజయ్ నటించిన 'జన నాయగన్' విడుదల కావడంతో దీన్ని వాయిదా వేశారు. తాజాగా కొత్త విడుదల తేదీని ప్రకటిస్తూ పోస్టర్‌ను పంచుకున్నారు. ఈ సినిమాలో ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటించగా.. రాజు సుందరం, సంపత్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. దీనికి తమన్ సంగీతమందించారు.

ఇక జాసన్ సంజయ్ త్వరలోనే హీరోగానూ పరిచయం కానున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ప్రముఖ నిర్మాత జీకేఎమ్ తమిళ్ కుమారన్ తన సొంత బ్యానర్‌పై సంజయ్‌ను హీరోగా పరిచయం చేయనున్నట్లు కోలీవుడ్ వర్గాల్లో బలంగా వినిపించింది. విజయ్ సినిమాల నుంచి వైదొలగిన నేపథ్యంలో ఆయన కుమారుడు వెండితెరకు పరిచయం కానున్నట్లు వార్తలు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది.



## ఏడు సినిమాలతో త్వరలో తెరపైకి మోహన్‌లాల్

అగ్ర కథానాయకుడు మోహన్‌లాల్ యువ హీరోలతో ఎప్పుడూ పోటీ పడుతూనే ఉంటారు. తాజాగా ఆయన తన అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చారు. రాబోయే ప్రాజెక్టుల గురించి ఓ ఆసక్తికర విషయాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. ఏకంగా 7 సినిమాల్లో తాను నటిస్తున్నట్లు తెలిపారు.

"ఉత్కంఠభరితమైన కథలు, ప్రయాణాలు, ప్రత్యేకమైన చిత్ర నిర్మాతలు" అంటూ పోస్ట్ పెట్టారు. ఆ సినిమాలకు సంబంధించిన దర్శకుల పేర్లు సోషల్ మీడియాలో రాసుకొచ్చారు.

రివ్యూ: 'వదంతి-2.. టాప్ ట్రెండింగ్‌లో ఉన్న మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్ ఎలా ఉంది?

అందులో ప్రియదర్శన్, దిలీశ్ పోతన్, సత్యన్ అంతికాడ్, జీతూ జోసెఫ్, విష్ణు మోహన్, అనూప్ సత్యన్, జూడ్ ఆంథోనీ జోసెఫ్ ఉన్నారు. అయితే, ఈ 7 సినిమాల్లో ఏది ముందు సెట్స్‌కు వెళ్తుందనే దానిపై స్పష్టత లేదు. ఈ ఏడాది 'తుడక్కుం', 'దృశ్యం3' సినిమాలతో ప్రేక్షకులను పలకరించిన మోహన్‌లాల్.. ఇకపై వరుస చిత్రాలతో అలరించేందుకు రెడీ అవుతున్నారు.